# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 91 | సోమవారం 31-03-2025 | పేజీలు : 12 | వెల-6



## రెండు లేదా మూడున ముహూర్తం

**మంత్రివర్గ విస్తరణపై గవర్నర్‌కు సీఎం సమాచారం**

**ఉగాది సందర్భంగా జిష్ణుదేవ్‌తో**

**రేవంత్ మర్యాద పూర్వక భేటీ**

**ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లులపైనా ఇరువురి మధ్య చర్చ**



రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ మొదటివారంలో మంత్రివర్గ విస్తరణ చేపట్టే అవకాశం ఉందంటూ రాష్ట్ర గవర్నర్ జిష?దేవ్ వర్మకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనప్రాయంగా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

## 60 రోజుల్లోనే ఎంత మార్పు..

**ఇవాళ విశాఖలో ఏసీఏ స్టేడియాన్ని సందర్శించిన నారా లోకేశ్**

**జై షాతో కలిసి స్టేడియం అభివృద్ధి పనుల పైలాన్ ఆవిష్కరణ**

**జైషా గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని లోకేశ్ వెల్లడి**

ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇవాళ ఐసీసీ చైర్మన్ జై షాతో కలిసి విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "కేవలం 60 రోజుల్లోనే ఎంత అదుతేమైన మార్పు! ఏసీఏ-వీడీసీఏ స్టేడియం మళ్లీ పుట్టినట్టుగా ఉంది. ప్రతిభకు, అంకితభావానికి ఇది నిజమైన ప్రతీక. 600 మందికి పైగా కార్మికులు... 8.64 లక్షల పనిగంటలు.. వెరసి ప్రపంచస్థాయి క్రికెట్ వేదిక సాకారమైంది.





## కమనీయం...
## మల్లన్న రథోత్సవం

**శ్రీశైలానికి తరలివచ్చిన అశేష భక్తజనం**



## ఇరాన్ ను పేల్చేస్తాం...
## ట్రంప్ సీరియస్ వార్నింగ్

**అణు ఒప్పందంపై అమెరికా, ఇరాన్ అధికారుల మధ్య చర్చలు**

**ఇరాన్ ఒప్పందంపై సంతకం చేయాల్సిందేనన్న ట్రంప్**

**లేకపోతే బాంబు దాడులు తప్పవని హెచ్చరిక**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమంపై వాషింగ్టన్‌తో ఒక ఒప్పందానికి రాకుంటే బాంబు దాడులు తప్పవని హెచ్చరించారు. ఎన్బీసీ న్యూస్‌కు ఇచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, అమెరికా, ఇరాన్ అధికారులు చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు."ఒకవేళ ఇరాన్ గనుక ఆ ఒప్పందంపై సంతకం చేయకపోతే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

**ఛత్తీస్ గఢ్ లో లొంగిపోయిన 50 మంది మావోయిస్టులు**

**వీరిలో 10 మంది మహిళా మావోయిస్టులు**

**అందరికీ పునరావాసం కల్పిస్తామన్న బీజాపూర్ ఎస్పీ**







# ఆరుగురు జగన్ మంత్రులు

**42 మంది ప్రజాప్రతినిధులు, 120 మంది నేతలు కూడా**

**22 మంది డిప్యూటీ కలెక్టర్లకూ ప్రధాన పాత్ర**

**48 మంది తహశీల్దార్లు, 23 మంది సర్వేయర్లు సైతం**

**ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ నివేదిక**

**మొత్తం 13.59 లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్**

**చట్టవ్యతిరేకంగా నిషేధ జాబితా నుంచి**

**5.74 లక్షల ఎకరాలకు విముక్తి**

**8,483 ఎకరాలు అక్ర మ రిజిస్ట్రేషన్**

**అంతర్గత విచారణలో నిగ్గుతేలిన నిజాలు**

**రాజకీయ పెద్దలు, అవినీతి అధికారులపై**

**క్రిమినల్ చర్యలకు సిఫారసు**

**వేటేస్తారా.. వదిలేస్తారా?.. సీఎం కోర్టులో**

**'రెవెన్యూ' బంతి**

జగన్ హయాంలో భూదందాలకు పాల్పడిన మంత్రులు, వైసీపీ నేతలు, రెవెన్యూ అధికారులెవరో రెవెన్యూ శాఖ నిర్ధారించింది. నాటి మంత్రుల్లో ఆరుగురు ఈ అక్రమాలకు పాల్పడ్డారని తేల్చింది. 42 మంది ప్రజాప్రతినిధులు, 120 మంది వైసీపీ నేతలు, 22 మంది డిప్యూటీ కలెక్టర్లు, 48 మంది తహశీల్దార్లు ప్రధాన పాత్ర పోషించారని స్పష్టంచేసింది. వారందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సిఫారసు చేసింది. వాస్తవానికి రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుతీరిన నెలన్నర రోజులకే 2024 జూలై 22న దుండగులు ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీసుకు కుట్రపూరితంగా నిప్పుపెట్టారు. కీలకమైన భూ రికార్డులను తగలబెట్టారు. ఈ ఉదంతంపై ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించింది. మరోవైపు రెవెన్యూ శాఖ అంతర్గత విచారణ చేపట్టింది. ఓ సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో, మాజీ ఆర్డీవోను ప్రభుత్వం సస్పెం డ్ చేసింది. సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ కేసులో రెవెన్యూ విభాగం శాఖాపరమైన విచారణకు ఉపక్రమించింది. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో వేలాది ఎకరాల అసైన్డ్ భూములు అక్రమంగా ఫ్రీహోల్డ్ చేశారని తేల్చారు. ఈ నేపథ్యంలో గతేడాది ఆగస్టులోనే ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను ప్రభుత్వం నిలిపివేసింది. డిప్యూటీ కలెక్టర్ల నేత ృత్వంలో ఎక్కడికక్కడ విచారణ బ ృందాలు ఏర్పాటు చేసి అసైన్డ్ భూములపై విచారణ చేయించింది.





# పేదవాడిని పైకి తెద్దాం

**పేదరికం తగ్గడానికి పీ4 మార్గం: పథకం ప్రారంభంలో సీఎం**

**జీవితాంతం సమాజం కోసమే!**

**గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో కళ తప్పింది.. ఇలా కూర్చుని**

**మాట్లాడుకునే పరిస్థితి లేదు.. ఉగాది వేడుకల్లో చంద్రబాబు**

**సమాజం వల్లే బాగా సంపాదించారు**

**దానికి ఎంతో కొంత తిరిగివ్వాలి**

**మీతో పుట్టినవారు పేదవాళ్లుగానే ఉన్నారు**

**తిండి దొరకడం లేదు.. సొంత ఇళ్లూ లేవు**

**వారిని పైకి తెచ్చే బాధ్యత తీసుకోవాలి**

**భవిష్యత్‌లో పేదవాళ్లు ఉండకూడదు**

**ఇదే నా జీవిత ఆశయం**

**తెలుగు జాతిని తెలివైన జాతిగా**

**మార్చే బాధ్యత మార్గదర్శులదే: సీఎం**

"మనతోపాటు పుట్టినవాడికి తిండిలేదు, మనం పెద్ద పెద్ద ప్యాలెసల్లో ఉంటే.. వాడికేమో ఇల్లు లేదు. మీలో చాలా మంది సమాజం వల్ల పైకి వచ్చారు. కాబట్టి తిరిగి దానికి ఎంతో కొంత ఇవ్వాలి. పేదవాళ్లుగానే ఉన్న మీతోటి వారిని పైకి తీసుకొచ్చే బాధ్యతను సంపన్నులు తీసుకోవాలి. దీనిని ప్రభుత్వం పర్యవేక్షించాలనే 'మార్గదర్శి-బంగారు కుటుంబం.. పీ4-జీవో పావర్టీ' అనే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇది జరిగితే తన జన్మ చరితార్థమవుతుందన్నారు. తెలుగు జాతిని తెలివైన జాతిగా మార్చే బాధ్యతను మార్గదర్శులకు ఆయన అప్పజెప్పారు. కెరీర్లో ఏ సమయంలో ఏ నిర?యం తీసుకోవాలో తెలియక చాలామంది అవకాశాలు వినియోగించుకోలేకపోతున్నారని, వారందరికీ మాటసాయం, ఆర్థిక సాయం చేసి.. వారి కెరీర్‌ను డిజైన్ చేయాలని పిలుపిచ్చారు. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్-పార్ట్‌నర్‌షిప-పీ4 కార్యక్రమాన్ని 'మార్గదర్శి-బంగారు కుటుంబం.. పీ4-జీవో పావర్టీ' పేరిట ఆదివారం సాయంత్రం అమరావతిలో సీఎం ప్రారంభించారు. ఆ సందరరేగాను, అంతకుముందు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన ఉగాది సంబరాల్లోను ఆయన ప్రసంగించారు. పేదలను ఎలా ఆదుకోవాలి, వారికోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. సంపద కొంతమందికే పరిమితం కాకూడదన్నారు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన

# పేదవాడిని పైకి తెద్దాం

ప్రమాణాలు ఉంటేనే సమసమాజమన్నారు. భవిష్యత్‌లో ఈ రాష్ట్రంలో పేదవాళ్లు లేకుండా చేయాలని లక్ష్యంతోనే పీ-4 విధానం తీసుకొచ్చామని తెలిపారు. 'మొదటి ఫేజ్ జీరో పావర్టీ.. ఆ తర్వాత మెరుగైన, ఉన్నత జీవన ప్రమాణాలు పెంపొందించడం. అవసరమైన అందరికీ విద్య, వైద్యం.. అన్నింటిలో సహకారం అందించాలనేదే నా జీవిత ఆశయం. చివరిగా ఆర్థిక అసమానతలు లేకుండా ఉండే వ్యవస్థ. అందరికీ సమానావకాశాలు కల్పించి అందరినీ సమానంగా చూడాలి. ఇది ప్రపంచానికి ఆదర్శం కావాలి. ఇలాంటి మంచి కార్యక్రమానికి అందరూ సహకరించాలి' అని కోరారు. విశ్వావసు నామ సంవత్సరంలో తెలుగువారు ప్రపంచస్థాయి గుర్తింపు పొందాలని.. వారు చరిత్ర రాయాలన్నది తన ఆకాంక్షగా పేర్కొన్నారు. మనుషులు తలచుకుంటే ఏదైనా సాధ్యమేనన్నారు. ద ృఢసంకల్పం ఉంటే ఎలాంటి జటిల సమస్యనైనా పరిష్కరించవచ్చని.. ఆ శక్తి తెలుగు జాతికి ఇంకా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు. తెలుగువారి మొదటి పండుగ ఉగాదినాడు చేపట్టే కార్యక్రమం జయప్రదమవుతుందని.. అందుకే పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని ఈ రోజు ప్రారంభించానని తెలిపారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**ఆ గౌరవం, త ృప్తి రావు..**

డబ్బులున్నవారికే ఎక్కువ కష్టాలుంటాయి. వాటిని ఎలా కాపాడుకోవాలనే టెన్షన్ ఉంటుంది. అందుకే బీపీలు వస్తున్నాయి. ప్రాణాలు పోయాక సంపాదించింది మీవెంట రాదు. మీ పిల్లలకు చెందుతుంది. ఆర్థికంగా ఒకస్థాయికి వచ్చిన వాళ్లు మంచి పేరు కోసం, ప్రజల మెప్పు కోసం పనిచేస్తారు. మీ తెలివితేటలు, ఆలోచనలు, సంపదతో కుటుంబాలను, సమాజాలను మార్చగలిగితే దానివల్ల వచ్చే గౌరవం, త ృప్తి.. ఇక దేనివల్లా రావు. ఒక్కొక్కరికీ 20, 30 కంపెనీలున్నాయి. పీ4 కింద మీరు చేయాల్సిన పనులను కూడా ఒక కంపెనీగానే అనుకోండి. పేదల జీవితాల్లో మార్పు రావాలంటే ఏం చేయాలో చేయండి. తెలుగు జాతిని తెలివైన జాతిగా తయారుచేసే బాధ్యత మార్గదర్శులకు అప్పజెబుతున్నా. ప్రభుత్వం నుంచి ఆ కుటుంబాలకు మౌలిక సదుపాయాలన్నీ ఇస్తాం. కానీ వాళ్ల కెరీర్‌ను బాగుచేసే బాధ్యత మార్గదర్శులదే. ఆగస్టు 15నాటికి ఒక రూపం తీసుకొస్తాం. వచ్చే ఉగాదినాటికి ఏం చేశామో చెబుతాం.

**డబ్బులు ముఖ్యం కాదు..** బిల్ గేట్స్ 1991-92లో కంపెనీ పెట్టారు. ఇంటర్నెట్ విప్లవం తీసుకొచ్చారు. ప్రపంచాన్ని అనుసంధానించారు. అయితే డబ్బులు ముఖ్యం కాదు.. ప్రజాసేవ ముఖ్యమని.. రాజకీయం ద్వారా కాదు.. ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవ చేస్తున్నారు. వారెన్ బఫెట్.. సమయం లేదని తన డబ్బును కూడా బిల్ గేట్స్ ఫౌండేషన్‌కు ఇచ్చారు. విప్రో అధినేత కొన్ని వేల కోట్లు చారిటీకి ఇస్తున్నారు.. టాటా ఫౌండేషన్ కూడా సాయం అందిస్తోంది. ప్రభుత్వం సైతం సీఎస్ఆర్ పెట్టింది. ఇలా అందరూ ఖర్చు పెడుతున్నారు.

**ఐటీ ఉద్యోగాలు అప్పటి విజన్** 25ఏళ్ల కంటే ముందు.. ఐటీకి ప్రాధాన్యం ఇచ్చాను. అది అప్పటి రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా ఎన్నో పనులు చేశాం. పోలవరానికి నిధులొచ్చాయి. 2027కే పూర్తవుతుంది. విశాఖలో రైల్వేజోన్ వచ్చింది. విశాఖ ఉక్కుకు కేంద్రం డబ్బులిస్తోంది. ప్రైవేటీకరణ ఆపి పునరుద్ధరిస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం తప్ప వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచించరు. అలాంటి మిత్రుడితో కలిసి ప్రభుత్వంలో ఉండడం సువరా?వకాశం. కేంద్రంలో మోదీ రూపంలో సరైన సమయంలో సరైన ప్రధాని ఉండడం మన అద ృష్టం. నాకు పనితప్ప వేరే అలవాటేమీ లేదు. ఏంచేస్తే పేదల జీవితాల్లో మార్పొస్తుందా అనే ఆలోచనతో నిద్రలేస్తాను. ఏ తప్పూ చేయలేదు. భవిష్యత్‌లో కూడా చేయను. అందుకే రాత్రి ఆనందంగా నిద్రొస్తుంది.

**అంబేడ్కర్‌కు మార్గదర్శి సాయాజీరావు** మనందరి స్ఫూర్తి దాత అంబేడ్కర్. కుటుంబంలో 12వ సంతానం.. తెలివి ఉంది. కానీ అనుకూలమైన వాతావరణం లేదు. అంటరానితనం, అవమానాలు ఎదుర్కొన్నా.. పట్టుదలను మాత్రం వదులుకోలేదు. ఎవరో ఒకరు అండగా ఉండాల్సిన అవసరం పడింది. ఆయన మేధాశక్తి గురించి తెలిసి నాటి బరోడా రాజు సాయాజీరావు మహరాజ్ అండగా నిలిచారు. బాంబేలోని ఒక కళాశాలకు పంపి నెలకు25 రూపాయలు ఇచ్చారు. తర్వాత ఉన్నత చదువుల కోసం లండన్ పంపి నెలకు 11 డాలర్లు ఇచ్చారు. చదువు పూర్తయ్యాక ఏజీ కార్యాలయంలో ప్రొబేషన్‌గా పెట్టుకున్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజ్యాంగ రూపకర్తగా అంబేడ్కర్‌ను సాయాజీరావు తీర్చిదిద్దారు. పీ-4 మార్గదర్శులు కూడా అలాంటి సాయాలే చేయాలి.

**కలాంకు అయ్యర్ బలం** దేశం గర్వించదగిన విశిష్టమైన వ్యక్తి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం. చిన్నప్పుడు రామేశ్వరంలో ఉండేవారు. అప్పట్లో ముస్లింలు, బ్రాహ్మణులు కలిసి భోజనం చేయకూడదు, కలిసి కూర్చోకూడదు. అలాంటి సమయంలో కలాంను శివసుబ్రహ్మణ్యం అయ్యర్ దగ్గరకు తీశారు. గణితం అధ్యాపకుడిగా సలహాలిచ్చి.. శిష్యుడిగా ఆదరించారు. దాంతో కలాంకు ధైర్యం వచ్చింది. శాస్త్రవేత్తగానే గాక రాష్ట్రపతి స్థాయికి ఎదిగారు. స్వామి వివేకానంద తన జ్ఞానబోధతో ప్రపంచాన్ని మెప్పించారు. ఆయన వెనుక రామక ృష? పరమహంస ఉన్నారు.

# రెండు లేదా మూడున ముహూర్తం

రెండో తేదీ సాయంత్రం లేదా మూడో తేదీ ఉదయం కొత్త మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం పెట్టుకోవాలని భావిస్తున్నట్లు గవర్నర్‌కు చెప్పినట్లు సమాచారం. కనుక కొత్త మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించాలని గవర్నర్‌ను సీఎం రేవంత్ కోరారని ప్రభుత్వ వర్గాల కథనం. ఉగాది పండుగ సందరరేగా ఆదివారం గవర్నర్ జిషు?దేవ్ వర్మను సీఎం రేవంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డిలతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి రాజ్‌భవన్‌కు వెళ్లారు. గవర్నర్ జిషు?దేవ్ వర్మకు సీఎం రేవంత్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

**గవర్నర్‌తో విడిగా సీఎం రేవంత్ భేటీ** గవర్నర్ జిషు?దేవ్ వర్మతో సీఎం రేవంత్‌రెడ్డి అరగంట పాటు విడిగా సమావేశమయ్యారు. వారిద్దరూ పాలనాపరమైన అంశాలపై మాట్లాడుకు న్నట్లు సమాచారం. ఏప్రిల్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చునని, రెండో తేదీ సాయంత్రం లేదా మూడో తేదీ ఉదయం కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం ఉండొచ్చునని గవర్నర్‌కు సీఎం వివరించారని చెబుతున్నారు. దీంతోపాటు అసెంబ్లీ ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదముద్ర వేయాలని గవర్నర్‌ను సీఎం కోరినట్లు తెలుస్తోంది. బిల్లుకు ఆమోదం తెలిపితే, ఉదోగ్య నియామకాల కోసం నోటిఫికేషన్ల విడుదలకు ఏర్పాట్లు చేసుకుంటామని సీఎం చెప్పినట్లు సమాచారం. ఎస్సీ వర్గీకరణ చట్టరూపం దాల్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా తాను ప్రకటించిన సంగతిని గవర్నర్‌కు సీఎం గుర్తు చేసినట్లు తెలియ వచ్చింది. స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ ఆమోదించిన బిల్లు లకు రాష్ట్రపతి ఆమోదం కోసం ప్రయత్నించాలని కోరినట్లు సమాచారం. ఇంకా అసెంబ్లీ ఆమోదించిన పలు బిల్లులకు ఆమోద ముద్ర వేయాలని కోరినట్లు తెలుస్తోంది.

**అధిషా'నం నిర?యమే తరువాయి** మంత్రివర్గ విస్తరణ విషయమై ఇటీవల ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల అభిప్రాయాలను పార్టీ అధిష్టానం సేకరించింది. ఆ తర్వాత తమ వర్గానికి కూడా మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరుతూ మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు, ఎస్టీ లంబాడావర్గ ప్రజా ప్రతినిధులు.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కలిశారు. ఈ అంశాలనూ పరిగణనలోకి తీసుకున్న అధిష్టానం తుది నిర?యంపై కసరత్తు చేస్తోంది. సీఎం రేవంత్, ఇతర ముఖ్య నేతలతోనూ ఫోన్ల ద్వారా సంప్రదింపులూ నిర్వహిస్తోంది. అధిషా'నం తుది నిర?యం తీసుకోగానే కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ఉంటుందని చెబుతున్నారు. కాగా, వివిధ రాష్ట్రాల ప్రజల మధ్య అనుబంధం పెంచడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏక్‌భారత్- శ్రేష' భారత్ కార్యక్రమాన్ని గవర్నర్ జిషు?దేవ్ వర్మ అభినందించారు. ఆదివారం రాజ్‌భవన్‌లో రాజస్థాన్ అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా రాజస్థానీ సంప్రదాయ న ృత్యాలు ప్రదర్శించారు

# పేదలకు ఇక పండగే



**3 కోట్ల మందికి ఉచితంగా సన్నబియ్యం.. చరిత్రలో శిలాశాసనంలా నిలిచిపోయే పథకం**

**ఏ ప్రభుత్వం వచ్చినా దీనిని కొనసాగించాల్సిందే**

**రూ.21 వేల కోట్ల వడ్లను తాకట్టు పెట్టిన గత ప్రభుత్వం**

**7వేల కోట్ల ధాన్యం వేలమేస్తే వచ్చింది 3వేల కోట్ల ధాన్యమే**

**నల్లగొండకు నీళ్లివ్వాలనే ఆలోచనే బీఆర్ఎసకు లేదు**

**ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదు.. ఓట్లు సీట్లపైనే వారి ధ్యాస**

**కాళ్లలో కట్టె పెట్టి కింద పడేయాలని చూస్తున్నరు**

**మా కార్యకర్తలు కళ్లలో కారం కొడతారు: సీఎం రేవంత్**

**సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి**

సన్నబియ్యం అన్నంతో రాష్ట్రంలోని పేదల ఇళ్లలో ఇక ప్రతిరోజూ పండుగ రోజు కానుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శ్రీమంతుల ఇళ్లలో తిన్నట్లే.. పేద ప్రజలు కూడా ప్రతిరోజూ సన్నబియ్యం తినేలా చేయాలనే సంకల్పంతోనే రాష్ట్రంలోని మూడు కోట్ల మంది ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్‌కార్డులపై సన్నబియ్యం అందించే పథకాన్ని ఉగాది రోజున ఆదివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో సీఎం ప్రారంభించారు. పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభావేదిక నుంచి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం సంచులను అందజేశారు. ఈ సందరరేగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పేదలకు సన్నబియ్యం పథకం ఆషామాషీ పథకం కాదని, చరిత్రలో శిలాశాసనంలా నిలిచిపోయే పథకమని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా.. ఎవరు సీఎంగా ఉన్నా.. ఈ పథకాన్ని కొనసాగించి తీరాల్సిందేనన్నారు. ఇప్పటివరకు రేషన్ దుకాణాల ద్వారా పేదలకు దొడ్డు రకాల బియ్యం అందుతున్నాయని, ఇందుకోసం ప్రతి ఏటా రూ.10,565 కోట్ల ప్రజాధనం ఖర్చు చేస్తున్నామని చెప్పారు. అయితే.. కాలక్రమేణా ప్రజలు దొడ్డు బియ్యం తినడం మానేయడంతో.. అవి పక్కదారి పడుతున్నాయన్నారు. దొడ్డు బియ్యం తిరిగి తిరిగి మిల్లర్ల ద్వారా మళ్లీ ప్రభుత్వానికే వస్తున్న విషయాన్ని గుర్తించి దానిని కట్టడి చేయాలని భావించామని, ఆ మథనం నుంచే సన్నబియ్యం పంపిణీ చేయాలనే నిర?యానికి ప్రభుత్వం వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం రూ.21 వేల కోట్ల విలువైన ధాన్యాన్ని మిల్లర్ల వద్ద తాకట్టు పెట్టిందని సీఎం అన్నారు. చివరకు రూ.7 వేల కోట్ల విలువైన ధాన్యానికి టెండర్లు వేస్తే ఇప్పటికి రూ.3 వేల కోట్ల విలువైన ధాన్యమే వచ్చిందన్నారు.

**కేసీఆర్ ఈ ఆలోచన ఎందుకు చేయలేదు?** మాజీ సీఎం కేసీఆర్ పదేళ్లలో ఏనాడూ పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన చేయలేదని సీఎం రేవంత్ విమర్శించారు. పైగా రైతులు వరి వేయవద్దని, వరి వేస్తే ఉరేనని బెదిరించారని, కానీ.. తన ఫాంహౌసలో మాత్రం వెయ్యి ఎకరాల్లో వరి పండించారని అన్నారు. ఆ ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ.4500కు కావేరి సంస్థ కొనుగోలు చేసిందని, తాను పూర్తి ఆధారాలతోనే ఈ ఆరోపణ చేస్తున్నానని తెలిపారు. రైతులకు మాత్రం మద్దతు ధర కూడా ఇప్పించకుండా కేసీఆర్ గోస పెట్టించారని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల నుంచి ప్రతి ధాన్యపు గింజకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మద్దతు ధర ఇప్పిస్తున్నారని, సన్నవడ్లు పండించిన రైతులకు అదనంగా రూ.500 బోనస్ కూడా ఇప్పిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల కింద కలిపి దేశంలోనే అత్యధికంగా వడ్లు పండించిన ఘనత తమ ప్రభుత్వానిదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరం అయిందని, మూడేళ్లలో రూ.లక్ష కోట్లు మెక్కారని సీఎం ఆరోపించారు. మూడేళ్లలో కూలిన ఏకైక వింత ప్రాజెక్టు అని ఎద్దేవా చేశారు. వారు చేసిన పాపాలకు ఉరేసినా తప్పులేదని వ్యాఖ్యానించారు. నల్లగొండ జిల్లాలో 3.60 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కాంగ్రెస్ హయాంలోనే 34 కిలోమీటర్లు పూర్తయిందని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. మళ్లీ తమ ప్రభుత్వం వచ్చాకే పనులను తిరిగి ప్రారంభించామని గుర్తు చేశారు. బీఆర్ఎసకు ఈ జిల్లా ఓట్లు, సీట్లు తప్ప నీళ్లివ్వాలనే చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.

**సేవచేయాలని ఉన్నందునే సీఎం అయ్యాను..**

ప్రజలకు సేవ చేయాలనే సత్సంకల్పం తనకు ఉండబట్టే దేవుడు కరుణించాడని సీఎం రేవంత్ అన్నారు. అందుకే ఉద్ధండుల వంటి నేతలున్నా ప్రజల ఆశీర్వాదంతో తనకు సీఎంగా అవకాశం దక్కిందన్నారు. ఈ 15 నెలల పాలనలో ఒక్కో హామీని అమలు చేసుకుంటూ వస్తున్నామని, గత ప్రభుత్వం ఎగనామం పెట్టిన రైతుబంధు నిధులు రూ.7,625 కోట్లను కూడా రైతులకు అందజేశామని తెలిపారు. రుణమాఫీ విషయంలో కేసీర్‌కు, తనకు.. నందికి, పందికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యానించారు. ఐదేళ్ల కోసం ఎన్నికైన ప్రభుత్వం 15 నెలల్లో ఎన్ని చేయగలదో అన్నీ చేసిందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇంకా చేస్తామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు రేషన్‌కార్డులపై సన్నబియ్యం ఇచ్చే పథకాన్ని ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమన్నారు. దీనిని హుజూర్‌నగర్‌లో చేపట్టడం తమకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. కాగా, మంత్రి ఉత్తమ్ కోరిక మేరకు హుజూర్‌నగర్ నియోజకవర్గానికి వ్యవసాయ కళాశాల మంజూరు చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కోదాడ నియోజకవర్గానికి ఏటీసీ (అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్)ను మంజూరు చేస్తామన్నారు. మిర్యాలగూడ, కోదాడ, దేవరకొండలకు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను మంజూరు చేస్తామని తెలిపా రు. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి హెలిప్యాడ్‌లో దిగిన తర్వాత మంత్రులు ఉత్తమ్, పొంగులేటితో కలిసి రామస్వామి గుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న 2065 సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్ల మోడల్ కాలనీని సందర్శించారు. ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా, పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న కాంగ్రెస్ సిద్ధాంతాన్ని సన్నబియ్యం పథకంతో నిజం చేయాలన్నదే తన సంకల్పమని 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు





# కమనీయం... మల్లన్న రథోత్సవం

ఉగాది మహోత్సవాల్లో భాగంగా శ్రీశైల క్షేత్రంలో ఆదివారం దేవదేవుని రథోత్సవం వైభవంగా సాగింది. సాయంత్రం రథశాల వద్ద ఆలయ అర్చకులు రథాంగ పూజ, రథాంగ హోమం, రథాంగ బలి కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి ఉభయ దేవాలయ ప్రాంగణంలో విశేష అర్చనలు, హారతులందుకున్న స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో రాజగోపురం మీదుగా రథశాల వద్దకు తీసుకొచ్చారు. పుష్పాలతో అలంకరించిన రథంపై ఉత్సవమూర్తులను అధిషి'ంపజేశారు. గంగాధర మండపం నుంచి నంది మండపం దాకా, అక్కడి నుంచి తిరిగి గంగాధర మండపం వరకు రథోత్సవం సాగింది. రథంపై ఆదిదేవులు ఆశీనులై ముందుకు సాగుతుండగా భక్తుల శివ నామస్మరణతో శ్రీగిరి క్షేత్రం మార్మోగింది. కాగా, ఆదివారం రమావాణి సేవిత రాజరాజేశ్వరి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.

# ఇరాన్ ను పేల్చేస్తాం... ట్రంప్ సీరియస్ వార్నింగ్

ఉంటుంది. ఇరాన్ పేల్చివేస్తాం. ఒకవేళ వారు ఒప్పందం చేసుకోకుంటే, నేను నాలుగు సంవత్సరాల క్రితం చేసినట్లుగా వారిపై మరోసారి సుంకాలు విధిస్తాను" అని ఆయన పేర్కొన్నారు. ఒప్పందం చేసుకోకుంటే సైనిక పరిణామాలు ఉంటాయని ట్రంప్ చేసిన హెచ్చరికలను టెహ్రాన్ కొట్టిపారేసింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చి తెలిపిన వివరాల ప్రకారం, ట్రంప్ ఒక లేఖ ద్వారా టెహ్రాన్‌ను కొత్త అణు ఒప్పందం చేసుకోవాలని కోరారు. దీనికి ఇరాన్ ప్రతిస్పందనను ఒమన్ ద్వారా పంపింది అని %×=చీూ% వార్తా సంస్థ పేర్కొంది. ఇరాన్ రహస్యంగా అణు ఆయుధాలను అభివ ృద్ధి చేసే ఎజెండాను కలిగి ఉందని పశ్చిమ దేశాలు ఎప్పటినుంచో ఆరోపిస్తున్నాయి. యురేనియంను అధిక స్థాయిలో శుద్ధి చేయడం ద్వారా అణు ఆయుధ సామర్థ్యాన్ని పొందేందుకు ప్రయత్నిస్తోందని, ఇది పౌర అణు ఇంధన కార్యక్రమానికి సమర్థనీయం కాదని ఆ దేశాలు చెబుతున్నాయి. అయితే, తమ అణు కార్యక్రమం పూర్తిగా పౌర అవసరాల కోసమేనని టెహ్రాన్ చెబుతోంది.

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ లో 50 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయారు. బీజాపూర్ జిల్లా ఎస్పీ సమక్షంలో వీరు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 10 మంది మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. వీరిలో 14 మంది తలలపై రూ. 68 లక్షల రివార్డు ఉంది. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 50 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా లొంగిపోయారని తెలిపారు. వీరి లొంగుబాటులో సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, డీఆర్జీ కీలక పాత్ర పోషించాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పునరావాస చర్యల్లో భాగంగా వీరిలో ఒక్కొక్కరికి రూ. 25 వేల చెక్ లను అందించామని తెలిపారు. వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు పునరావాసం కల్పిస్తామని చెప్పారు.

# విశ్వావసులో రియల్ పరుగులు

## పంచాంగ శ్రవణంలో సంతోషకుమార్ శాస్త్రి

## ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

## పెట్టుబడుల నగరం 'ఫ్యూచర్ సిటీ' : సీఎం



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల నగరమని, లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన ఉగాది వేడుకలను ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా పలువురు అర్చకులు భద్రాచలం రాములవారి కళ్యాణానికి ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం పండితులు బాచంపల్లి సంతోషకుమార్ శాస్త్రి పంచాంగ పఠనం చేశారు. విశ్వావసు నామ సంవత్సరంలో తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం పరుగులు పెడుతుందని చెప్పారు. పాలకులకు పాలన భారమైనప్పటికీ, విశ్వావసు నామ సంవత్సరంలో ధనం వస్తుందని, రిజిస్ట్రేషన్లు పెరిగి రియల్ ఎస్టేట్ రంగం పరుగులు పెడుతుందన్నారు. రాజు ఒంటి చేత్తో బాధ్యతలు మోస్తారని, సేనాధిపతి శని అయ్యాడని, శాంతి భద్రతల విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తారని అన్నారు. ఉభయ రాష్ట్రాల పాలకులు పోటీపడి పని చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలు మెచ్చే విధంగా పాలన చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలకు ఇబ్బంది లేదని, పంటలు పండుతాయని, ఎర్రటి భూములు మంచి ఫలితాలు ఇస్తాయని తెలిపారు. నీళ్ల విషయంలో పొరుగు రాష్ట్రాలతో ఇబ్బందులు వస్తాయని, కానీ ముఖ్యమంత్రి వాటిని అధిగమిస్తారని చెప్పారు. పాలనలో ఆచితూచి అడుగులు వేయాలని, రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు తెచ్చే ప్రయత్నం అధికంగా జరుగుతుందని తెలిపారు.

**సీఎంకు విపరీతమైన నరఘోష** పంచామాధి, సప్తామాధిపతి వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డికి బు?ధుడి మహాదశ మొన్ననే ప్రారంభమైందన్నారు. సీఎంకు పేరు ప్రఖ్యాతలతో పాటు విపరీతమైన నరఘోష కలిచివేస్తోందని అన్నారు. దీంతో సీఎం రేవంత్ చిరునవ్వులు చిందిస్తూ పండితుడి వైపు చూసి ఆయన మాటలను ఆసక్తిగా విన్నారు. వ ృశ్చికరాసి, వ ృశ్చిక లగ్నం ప్రధానమంత్రిదని, ఈ ఏడాది ఆయనకు మధ్యస్థ స్థితిలో ఉంటుందన్నారు.


**పెట్టుబడుల నగరంగా ఫ్యూచర్ సిటీ....** ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివ ృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందరరేగా అన్నారు. భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ షఢ్రుచుల కలయికలా ఉందని అన్నారు. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి యత్నిసున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ప్రజలు నివసించే నగరమే కాదని, పెట్టుబడుల నగరమని అన్నారు. శ్రీమంతుల మాదిరే పేదలు కూడా సన్నబియ్యం తినాలని ఆకాంక్షించారు. కాగా, తెలుగుదనం ఉట్టిపడేలా అట్టహాసంగా జరిగిన ఈ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి క ృషా?రావు, కొండా సురేఖ, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

**పథకాలు బాగు, పంటలు మెండు!** విశ్వావవసు నామ సంవత్సరంలో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని, పంటలు విశేషంగా పండుతాయని పంచాంగ శ్రవణ కర్త శ్రీనివాస మూర్తి వెల్లడించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలూ బాగుగా అమలవుతాయన్నారు. గాంధీభవన్‌లో ఆదివారం ఆయన పంచాంగ పఠనం చేశారు. ఈ ఏడాది వరి, త ృణధాన్యాలు అధికంగా పండుతాయని, విదేశాలకు ఎగుమతి జరుగుతుందన్నారు. అదనపు విద్యుత్ ఉత్పత్తి జరిగి విద్యుత్ కొరత ఉండే అవకాశం తక్కువగా ఉందన్నారు. నూతన పరిశ్రమలు వస్తాయని, దేశమంతా గ ృహ నిర్మాణ పథకాలు బాగా అమలవుతాయని చెప్పారు. దేశ సరిహద్దుల్లో యుద్ధం జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, సీఎం రేవంత్, మంత్రులు రాష్ట్రాభివ ృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్నారని, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందాలని టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్ ఈ సందరరేగా ఆకాంక్షించారు.

# పేదలకు శాపంగా మారిన అంకిరెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.

## సమయ పాలన పాటించని డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.

నంద్యాల జిల్లా:- కొలిమిగుండ్ల ప్రతినిధి:-మార్చి 30 ( పల్లె వెలుగు) నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేదలకు శాపంగా మారింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధులు నిర్వర్తిస్తున్న ఎంబిబీస్ డాక్టర్ నాగార్జున సమయపాలన పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు పేదలకు వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తుంది కానీ వైద్య సిబ్బంది నిర్లక్ష్యం తో అంకిరెడ్డిపల్లె లో పేరుకే పరిమితమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈ గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సొంత భవనం లేదు ఒక ఇంటిని బాడుగకు తీసుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది. గ్రామం లో ఆరోగ్య కేంద్రం ఉందని పని చేసే సిబ్బందికి మాత్రం తెలుసు ఆసుపత్రి ఉందని, గ్రామం లో ఎవరికి తెలియదని గ్రామస్తులు విలేకర్ల తో పేర్కొన్నారు కొలిమిగుండ్ల మండలంలో అతి పెద్ద గ్రామం అంకిరెడ్డిపల్లె. ఈ గ్రామం తో పాటు మరో అయిదు గ్రామాలు కలిపి మొత్తం ఆరు గ్రామాలు పీ హెచ్ సి సెంటర్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం. ఆసుపత్రిలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో వైద్యం అందించడానికి వైద్య సిబ్బంది ఉండాలి. కానీ ఇక్కడ ఆశ వర్కర్లు మాత్రమే టాబ్లెట్ యిచ్చి పంపిస్తారు. ఏదైనా మలేరియా. టైఫాయిడ్. డెంగ్యూ. లాంటి రోగులు వస్తే ల్యాబ్ టెక్నిషియన్ ద్వారా చెకప్ చేసి పెసంట్లకు ట్రీట్మెంట్ చేయాలి అలాగే యిక్కడ మైనింగ్ ప్రాంతం కాబట్టి ఎక్కువ మైనింగ్ క్వారిలలో పని చేసే కూలీలకు ప్రమాదాలు జరుగుతుంటాయి. అనంతపురం నుండి అమరావతి హైవే కావడం తో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి.లి ఇక్కడ ఏమి జరిగినా హుటాహుటిన తాడిపత్రి కి పోవాల్సిందే నని గ్రామస్తులు తెలిపారు యిక్కడ ప్రభుత్వ ఆసుపత్రి వుంది అని ఆసుపత్రిలో ఎంబిబిఎస్ డాక్టర్ ఉన్నాడు అని గ్రామంలో ఎవరికీ కానీ ఇప్పటివరకు తెలియదని గ్రామస్తులు తెలుపుతున్నారు. డాక్టర్ ఎప్పుడొస్తాడో ఎప్పుడు పోతాడో తెలియదు ఒకవేళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు పోతే ఆశ వర్కర్లు తూతూ మంత్రంగా టాబ్లెట్ ఇచ్చి పంపించడం జరుగుతుంది. ప్రమాదాలు జరిగి




కట్లు కట్టించుకోవడాని సమాధానం చెప్పడం జరుగుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు ఏ చిన్న రోగం వచ్చిన అనంతపురం జిల్లా తాడిపత్రి కి వెళ్లి ప్రవేటు ఆసుపత్రి లలో డబ్బులు గుల్ల చేసుకోవాల్సిందే ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి 24 గంటలు డాక్టర్ అందుబాటులో ఉండేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దేవుడుకి ఆహారం లేదా నైవేద్యం అనే పద్ధతి ఎలా వచ్చింది?

మంత్రాలయం మార్చి30 పల్లె వెలుగు (ప్రతినిధి) జీవరాశికి మాత్రమే కలిగిన ఆకలిభాధలు దేవుడికి ఆపాదించడంలో పరమార్థం ఎంటి? మనం తినే ఆహారం ఎలా ఉండాలి? శరీరానికి ఆరోగ్యాన్ని, ఉల్లాసాన్ని అందించడానికి సరైన ఆహారం చాలా అవసరం. మనం తీసుకునే ఆహారం సమతులితంగా, పోషకాలను అందించేలా ఉండాలి. 1. సమతులిత ఆహారం తీసుకోవాలి ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. ప్రతి భోజనంలో కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, కందులు, మ్నెదలగు పోషకాహారం ఉండాలి. 2. సహజమైన ఆహారం ప్రాధాన్యత రసాయనాలతో ప్రాసెస్ చేసిన ఆహారం తగ్గించి, ఇంటి వద్ద తయారు చేసుకున్న తాజా ఆహారాన్ని తినాలి. తక్కువ నూనెలో వండిన భోజనం మేలైనది. 3.తగినన్ని నీళ్లు తాగాలి రోజుకు కనీసం 2-3 లీటర్ల నీరు తాగితే, శరీరంలోని వ్యర్థాలు బయటికి వెళ్లి, చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది. 4.అతి తినకూడదు - మితంగా తినాలి. ఆకలికి తగ్గట్టు తినాలి, అవసరానికి మించి తినడం అనారోగ్యానికి దారి తీస్తుంది. అహారాన్ని సరిగ్గా నమిలి తినడం ఎంతో ముఖ్యం. 5.భోజనానికి సరైన సమయం పాటించాలి ఉదయం మంచి ఆహారం తినాలి, మధ్యాహ్నం సరిపడా తినాలి, రాత్రి తేలికగా తినాలి. భోజనం తర్వాత తక్షణమే పడుకోకుండా, కనీసం 2 గంటల గ్యాప్ ఇవ్వాలి. 6.ఈపదార్థాలనుతగ్గించండి.అధిక నూనె, మైదా, షుగర్ కలిగిన ఆహారం తగ్గించాలి. కాఫీ, టీ ఎక్కువగా తాగడం మానుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది, మనసు ప్రశాంతంగా ఉంటుంది

## ఉగాది పురస్కారం అందుకున్న రెడ్ క్రాస్ సొసైటీ



నంద్యాల ప్రతినిధి. మార్చి 30 . పల్లె వెలుగు): నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో ఉన్న పీజీఆర్ఎస్ హాల్ నందు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకలలో భాగంగా వివిధ విశిష్ట వ్యక్తులకు ఇచ్చే ఉగాది పురస్కారాలలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా బ్రాంచ్ కార్యవర్గ సభ్యుడు, శ్రీశైలం సబ్ బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్య మంత్రి ఫరూక్ , బీసీ జనార్ధన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా కలెక్టర్ విషు? చరణ్ తదితరుల చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని అందుకోవడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా నాగశేషయ్య ని నంద్యాల రెడ్ క్రాస్ కార్యాలయంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల వైస్ చైర్మన్ మారుతి కుమార్ కోశాధికారి నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష తదితరులు అభినందించారు.ఈ సందర్భంగా దస్తగిరి పర్ల మాట్లాడుతూ నాగశేషులు శ్రీశైలం క్షేత్ర పరిధిలో దాదాపు 23 సంవత్సరాల నుండి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రతి మహాశివరాత్రి ఉగాది పండుగ సందర్భంగా భారీ ఎత్తున వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అంతేకాకుండా అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు, చెంచు కుటుంబాలకు (అడవిబిడ్డలు) ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రం నాగశేషులు కి ఉగాది పురస్కారం అందజేసినందుకు ధన్యవాదాలు తెలియచేశారు.

# నగరమంతా పన్ను వసూళ్లు వేగవంతం



రేపటితో ముగియనున్న 2024-25వ ఆర్థిక సంవత్సరం
50% వడ్డీ రాయితీ వినియోగానికి సోమవారమే చివరిరోజు
రూ.77 కోట్లు దాటిన ఆస్తి పన్ను, కొళాయి చార్జీల వసూళ్లు
74% ప్రజలు బకాయిలు చెల్లించడం హర్షణీయం
శనివారం ఒక్కరోజే రూ.2.41 కోట్ల వసూళ్లు
ముందస్తు పక్కా ప్రణాళికతో గణనీయ పురోగతి
సరికొత్త అధ్యాయానికి నాంది పలికిన నగర వాసులు
వడ్డీ రాయితీకి ప్రజల నుండి విశేష స్పందన

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు వెల్లడి**

కర్నూలు పల్లె వెలుగు..మార్చి 31 తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆస్తి, ఖాళీ స్థలం పన్ను వసూళ్లను అధికారులు, సిబ్బందితో వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా నాలుగు మాసాల క్రితం నుండే పక్కా ప్రణాళికతో పకడ్బందీగా పన్ను వసూళ్లను చేపట్టామని, గణనీయ పురోగతి సాధించడం జరిగిందన్నారు. ఇప్పటికి ఆస్తి, ఖాళీ స్థలం పన్నులు, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లు రూ.77 కోట్లు దాటిందన్నారు. 50% వడ్డీ రాయితీకి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, తొలిసారిగా పన్ను వసూళ్లు 74% నమోదై, సరికొత్త అధ్యాయానికి నగర ప్రజలు నాంది పలికారని కమిషనర్ పేర్కొన్నారు. రెవెన్యూ విభాగం సిబ్బందే కాకుండా మొట్టమొదటిసారిగా అమినిటీస్ కార్యదర్శులు, ఏఈలు చివర్లో డిఈఈల సేవలను సైతం వినియోగించడం జరిగిందన్నారు. శనివారం ఒక్కరోజు రూ.2.41 కోట్లు వసూలు చేసి, నగరపాలక సరికొత్త రికార్డు స ృష్టించిందన్నారు. 50% వడ్డి వినియోగానికి సోమవారమే చివరిరోజు: మేనేజర్ ఆస్తి, ఖాళీ స్థలం పన్ను బకాయిలను 50% వడ్డీ రాయితీతో చెల్లించడానికి సోమవారమే చివరిరోజు అని నగరపాలక కార్యాలయ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. ఆదివారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రంతో పాటు కల్లూరు వార్డు కార్యాలయం 85వ, బాలాజీ నగర్ 85వ సచివాలయాల్లోని ప్రత్యేక కౌంటర్లను పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగుస్తుందని, బకాయిదారులు తమ ఆస్తి, ఖాళీ స్థలం పన్నులు, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుములను వెంటనే చెల్లించాలని కోరారు. సోమవారం ఉదయం 9 నుండి రాత్రి 9 వరకు పన్ను వసూళ్లు కేంద్రాలు, ప్రత్యేక కౌంటర్లు తెరిచే ఉంటాయని, బకాయిదారులు వినియోగించుకోవాలని సూచించారు. సోమవారమే పన్నులన్నీ చెల్లించి నగరాభివ ృద్ధికి తోడ్పాటు అందించాలని మేనేజర్ కోరారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



కర్నూలు పల్లె వెలుగు......కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వ ృత్తులపై ఆరా తీశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## మార్చి 31వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

**-జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల క్రైమ్. మార్చి 30 .పల్లె వెలుగు ):మార్చి 31వ తేదీన రంజాన్ పండుగ సందరరేగా (ప్రభుత్వ సెలవు దినం) " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# నంద్యాల జిల్లా అభివృద్ధి పథంలో ముందుండాలి

### -వైభోవపేతంగా "శ్రీ విశ్వావసు" నామ సంవత్సర "ఉగాది" వేడుకలు

### -జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డిలు



నంద్యాల ప్రతినిధి. మార్చి 30 . పల్లె వెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి సూర్తీతో జిల్లా అధికార యంత్రాంగం కష్టపడి సమన్వయంతో పని చేస్తే భవిష్యత్తులో నంద్యాల జిల్లా అభివ ృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంటుందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మంత్రులతో పాటు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ తదితర ఉన్నతాధికారులు ఉగాది ఉత్సవాలను పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజాధి కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం పంచాంగ శ్రవణ కర్తలు ప్రవీణ్ కుమార్ శర్మ, శివకుమార్ శర్మల వారి ఉగాది పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఆస్వాదించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాల్లో చిన్నారుల ప్రదర్శించిన న ృత్యాలను తిలకించి కొనియాడారు.ఈ సందరరేగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన తొలి ఉగాది పండుగ కావడంతో, తెలుగువారి సాంప్రదాయం ప్రకారం నిర్వహించుకోవాలని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు ఉగాది ఉత్సవాలను ప్రభుత్వ కార్యక్రమంగా చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని.రాష్ట్రంతో పాటు నంద్యాల జిల్లా అభివ ృద్ధి పథంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులు, సిబ్బంది అంతా కలిసి ఒక కుటుంబంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చూస్తే చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంతమంది అధికారులను ఉగాది రోజున ఒకే వేదిక మీదికి తీసుకొచ్చిన ఘనత మాత్రం జిల్లా కలెక్టర్ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివ ృద్ధి సమపాళ్లల్లో సవ్యంగా ముందుకు సాగాలని ఉగాది సందరరేగా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని మంత్రులు తెలిపారు. ముఖ్యమంత్రి సూర్తీతో జిల్లా అధికార యంత్రాంగం కష్టపడి, సమన్వయంతో పని చేస్తే భవిష్యత్తులో నంద్యాల జిల్లా అభివ ృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అభివ ృద్ధికి జిల్లా అధికారుల సహాయ సహకారాలు, ప్రజల ఆశీస్సులు అవసరమన్నారు. నంద్యాల జిల్లా పాడిపంటలతో, ప్రక ృతి సహకారంతో అన్ని విధాల సమ ృద్ధిగా ఉందని, ఎక్కడా లేని విధంగా జిల్లాలో సహజ వనరులకు కొదవలేదని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో మరింత అభివ ృద్ధి పథంలో తీసుకెళ్లడానికి జిల్లా యంత్రాంగం సహకారం కావాలన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ తెలుగు సంవత్సరాలలో 39వది అయిన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం... విశ్వాన్నే వశం చేసుకున్న శ్రీమన్నారాయణుడే అంటే ధనం... నంద్యాల జిల్లా ధనధాన్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. యువత అవకాశాలను అందిపుచ్చుకోవడంతోపాటు జిల్లా సుసంపన్నంగా ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఈ సందరరేగా కలెక్టర్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు, కవి సమ్మేళనం నిర్వహించిన పండితులను అభినందించారు. అధికారులందరూ సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కా, పంచెకట్టు, కండువాలు ధరించి హాజరు కావడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం మనసుకు హత్తుకునే విధంగా అర్థవంతంగా నిర్వహించిన కవి సమ్మేళన పండితులైన గెలివి సహదేవుడు, గ్రందే నరేంద్ర, గంగుల నాగరాజు, ధోనిపూడి నరేష్, నీలం వెంకటేశ్వర్లు, కొప్పుల ప్రసాద్, నీలకంఠమాచారి, మహబూబ్ బాషా, అన్నం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, కిషోర్ కుమార్, శ్రీమతి రత్నలక్ష్మి, మద్దిలేటి, తొగట సురేష్ బాబులను కలెక్టర్, మంత్రులు అభినందిస్తూ శాలువలతో, వివిధ రకాల ఫలాలతో ఘనంగా సత్కరించారు. అలాగే విశిష్ట సేవలందించిన వ్యవసాయ రంగంలో పగిడాల వెంకటేశ్వర్లు, విద్యారంగంలో వైష?వ వెంకటరమణ, పరిశ్రమల రంగంలో గెలివి రామక ృష?, క్రీడారంగంలో ఎం. మల్లికార్జున, సామాజిక సేవా రంగంలో ఎస్. నాగశేషులను కూడా ఘనంగా సత్కరించారు. బాల భవన్ విద్యార్థులు ప్రదర్శించిన అదుతే న ృత్య ప్రదర్శనకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి 20,000 రూపాయల నగదు పారితోషకాన్ని విద్యార్థులకు బహూకరించారు. ఈ వేడుకల్లో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డిఓ విశ్వనాథ్, అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బియ్యపు గింజ పై రంజాన్ చిత్రం

### -కళారత్న చింతలపల్లె కోటేష్





నంద్యాల ప్రతినిధి. మార్చి 30 .పల్లె వెలుగు ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ రంజాన్ పర్వదినం పురస్కరించుకొని బియ్యపు గింజ పై అతి సూక్ష్మ చిత్రాలు వేశారు. బియ్యపు గింజలో ఒక ముస్లిం అల్లా కు ప్రార్ధన చేస్తున్నట్లు, నెలవంక, నక్షత్రం వున్నట్లు వేశారు. ఈ సూక్ష్మ చిత్రాలను మైక్రో బ్రష్ ద్వారా వేశారు.ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ముస్లిములకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమాసం. ఎంతో భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో కఠినమైన ఉపవాసాలు పాటిస్తారు. తెల్లవారు జామునుండి సూర్యుడు అస్తమించే వరకు ఉపవాసం వుంటారు. ఉపవాస దీక్షలో వున్నంతవరకు నీరు కూడా తాగారు. నోట్లో వున్నా లాలజలాన్ని కూడా మింగరు. ఉపవాసం వున్నా వారు 5 సార్లు ప్రార్ధన చేస్తారు. చెడు ఆలోచనలకు దూరంగా వుంటూ అల్లాపై విశ్వాసం వుంచి స్వఛమైన మనసుతో అల్లా ను కొలుస్తారు. నిరుపేదలకు ధాన ధర్మాలు చేస్తూ అల్లా క ృపకు పాత్రులవుతారు. ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు.

## దేవతా మూర్తులకు వస్త్రాల సమర్పణ



నంద్యాల ప్రతినిధి. మార్చి 30 . (పల్లె వెలుగు ): నంద్యాల భగవత్ సేవా సమాజ్ ప్రాంగణంలో వెలసిన సకల మూల విరాట్ లకు, పరివార దేవతా మూర్తులకు వసంత నవ రాత్రుల మహోత్సవాలలో ప్రతి సంవత్సరం ఉగాది పర్వదిన సందరరేలో నంద్యాల శ్రీనివాస్ దంపతులు తల్లి తండ్రుల జ్ఞాపకార్థం వస్త్రాల సమర్పణ చేశారు. ప్రథమ పూజ, శ్రీ సీతా రామ లక్ష్మణ సమేతంగా స్వామి వార్లకు పంచామ ృత విధాన అభిషేకం, స్తపన తిరుమంజనం నిర్వహించారు.



# విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరికీ శుభాలను తీసుకురావాలి







## కర్నూలు జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం జిల్లాలో త్వరలోనే 2 ముఖ్యమైన ప్రాజెక్టు లకు గ్రౌండింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రివర్యులు టీ.జీ.భరత్

**కర్నూలు, పల్లె వెలుగు**........విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరికీ శుభాలను తీసుకురావాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీ.జీ.భరత్ ఆకాంక్షించారు.. ఆదివారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఏర్పాటు చేశారు.. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ దావోస్ పర్యటన అనంతరం ఈ మధ్యన 2 ముఖ్యమైన ప్రాజెక్టు లు జిల్లాలో ఏర్పాటు చేసుందుకు గాను కృషి చేశామన్నారు.. త్వరలోనే వాటిని గ్రౌండింగ్ చేసే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి కోరారు... గత సంవత్సరంలో వర్షాలు బాగా కురిసాయని, ఎటువంటి నీటి సమస్య లేదన్నారు... ఈ సంవత్సరంలో, రానున్న సంవత్సరాల్లో కూడా ఎటువంటి నీటి సమస్య లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారు తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు.. అదే విధంగా ఈరోజు సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు %ూ%4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు.. అమరావతికి సంబంధించిన రైతులు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారనే విషయాన్ని తెలియజేసేందుకు %ూ%4 కార్యక్రమం యొక్క ఉత్తమ ఉదాహరణ అన్నారు.. ఆ ఆలోచనను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా ప్రారంభిస్తున్నారన్నారు... ఈ కార్యక్రమం గొప్ప విజయం సాధించాలని ఆశిస్తున్నాను అన్నారు... ప్రజలను ఈ కార్యక్రమంలో కలుపుకొని వేలలో, లక్షల్లో కాకుండా కోట్లల్లో కూడా సంపాదన సృష్టించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు.. 1953 నుండి 1956 వరకు కర్నూలు జిల్లా రాజధానిగా ఉండేదన్నారు.. కర్నూలు జిల్లాను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారు దృష్టి సారించారన్నారు. అందులో భాగంగానే హై కోర్టు బెంచ్ ఏర్పాటు కూడా ప్రాసెస్ లో ఉందన్నారు.. అమరావతి లో హై కోర్టు ఏ విధంగా ఐతే వస్తుందో దానికి ధీటుగా కర్నూల్ లో హై కోర్టు బెంచ్ నిర్మాణం జరగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గారు క్యాబినెట్ లో ఆమోదించడం జరిగిందన్నారు.. అదే విధంగా రాష్ట్రంలో 3 నొడ్స్ ఉన్నాయని, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అని నోడ్స్ రావడం అనేది అదృష్టంగా భావించాలని అందులో కర్నూలు ఓర్వకల్లు లో రావడం అనేది మరింత అదృష్టంగా బావించాలన్నారు.. రానున్న రోజుల్లో ఇక్కడ చాలా పరిశ్రమలు వస్తాయని యువత కి జిల్లాలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు... 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీ ఇవ్వడం జరిగిందని ఖచ్చితంగా ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు...

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ** రాష్ట్ర ప్రభుత్వం ఉగాది, రంజాన్, క్రిస్మస్ తదితర పండుగలు అన్నిటిని మన ఆచారాలు, సాంప్రదాయాలు, సాంస్కృతినీ రానున్న తరానికి వాటిని తెలియచేసే విధంగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారాన్నారు.. ఉగాది అంటే యుగానికి ఆది అని ఉగా అంటే నక్షత్ర గమనానికి ఆది అని అన్నారు... ప్రతి సంవత్సరం ఉగాది పండుగను కొత్త సంవత్సరం తెలుగు సంవత్సరం ఆది గా ప్రారంభించుకుంటామన్నారు... ఆధునిక సమాజం తీసుకున్న లేదంటే ఇంకొక సమాజం తీసుకున్న కొన్ని ఆచారాలు, కట్టుబాట్లు, సాంప్రదాయాలు ఉంటాయన్నారు. వీటన్నిటిని మన తరం నుండి ఇంకొక తరానికి అందించడం జరుగుతుందన్నారు.... ఆచారాలు, కట్టుబాట్లు, సాంప్రదాయాలు అని నృత్యం, కవిత, రచన తదితర వివిధ రూపాల్లో వచ్చే తరానికి అందించడం జరుగుతుందన్నారు... కాలక్రమేణ ఈ సాంప్రదాయాలు అన్నీ కూడా జాతీ, దేశం, సమాజం లో సాంస్కృతిగా మార్చిందన్నారు... ఆచారాలు, కట్టుబాట్లు, సాంప్రదాయాలు అనేవి ఒక తరము నుండి ఇంకొక తరానికి సంస్కృతిగా వ్యాపిస్తాయన్నారు.. సంస్కృతి అనేది కొన్ని వేల సంవత్సరాల తర్వాత నాగరికతగా మారిపోతుందన్నారు.. అందుకు గాను గానం, గీతం, కవిత లాంటి వివిధ రూపాల వాటిని వచ్చే తరానికి అందించడం అనేది ముఖ్యమన్నారు.. ఉగాది పండుగ సందరరేగా కర్నూలు జిల్లా ప్రజలందరూ, రాష్ట్రం దేశం ప్రపంచం అంతా కూడా అందరు కూడా మానవ జాతి అంత కూడా సుఖ సంతోషలతో ఉండాలనీ ఇలాగే మనమందరం కూడా ముందుకు వెళ్లాలన్నారు... దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా ఉండాలని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా ముందు ఉండాలని కోరుకుంటునన్నారు

...గత 9 నెలలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా అన్ని రంగాలలోను ముందుంది అన్నారు.. పెన్షన్ పంపిణీలో, సీసీ రోడ్ల నిర్మాణాలలో ఇంకా అనేక విషయాల్లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచామన్నారు.. అదే విధంగా ఈ సంవత్సరం వృద్ధి రేట్ 11.56 శాతం వచిందన్నారు.. ఈ విశ్వావసు నామ సంవత్సరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నిర్దేశించిన లక్ష్యం మేరకు 16 శాతం సాధించే విధంగా ప్లాన్ చేసుకున్నామన్నారు.. ఇండస్ట్రియల్ కారిడార్ లో ఒక నొడ్ గా ఓర్వకల్లు ఉండడం సంతోషంగా ఉందన్నారు.. పరిశ్రమల శాఖ మంత్రివర్యులు రానున్న రెండు సంవత్సరాలలో అనేక పరిశ్రమలు జిల్లాకు తీసుకొని వచ్చే విధంగా కృషి చేస్తున్నారన్నారు.. జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అని రకాల చర్యలు తీసుకుంటామన్నారు...

**వేద పండితునికి అర్చకులకు సన్మానం** శ్రీ విశ్వావసు నామ సంవత్సర సందరాన్నే పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖలో పనిచేయుచున్న ఒక వేద పండితుడికి ముగ్గురు అర్చకులు ఎం.లక్ష్మీనరసింహా శర్మ వేద పండితుడు స్మార్తక ఆగమం, కె రంగనాథ ఆచార్యులు అర్చకుడు పాంచ రాత్ర ఆగమం, కే సాంబ శివయ్య అర్చకుడు శైవాగమం, శ్రీ వైష?వ నరసింహచార్యులు అర్చకుడు పాంచ రాత్ర ఆగమం. శాస్త్రోక్తంగా శాలువతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేసి సన్మాన గ్రహీతలైన ఒక్కొక్కరికి రు.10,116/-లు సంభావన, శాలువలు మంత్రివర్యులు, కలెక్టర్ అందచేశారు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ విశ్వావసు నామ సంవత్సర%శీ%లో 11 మందికి ఉగాది పురస్కారాలు. వ్యవసాయ శాఖలో: - ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ అధిక లాభాలు పొందడమే కాకుండా నూతన వంగడాలను మొదటగా పండించి ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచిన గూడూరు మండల కేంద్రం రైతు పెద్ద గొల్ల ఎల్లప్ప. ఉద్యాన పంటల సాగు:- తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండిస్తూ అధిక దిగుబడులు పొంది ఇతర రైతులకు మార్గదర్శకులుగా నిలిచిన దేవనకొండ మండలంలోని బేతపల్లి గ్రామ రైతు కనాపురం సుంకన్న, విద్యారంగం :- విద్యార్థుల ఇళ్లకు వెళ్లి యం తాండా ప్రభుత్వ పాఠశాలలలో చేరే విధంగా కృషి చేయడమే కాకుండా విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ విశిష్ట సేవలు అందించిన పత్తికొండ మండలం జె యం తాండ ఎంపీపీ స్కూల్ లో పనిచేస్తున్న ఎం కళ్యాణి కుమారి. సాహిత్యం: - జన్మత ఆందుడు అయిన %ుఙ% పూర్తి చేసుకొని ప్రభుత్వ టీచర్ గా1993 లో ఉద్యోగంలో చేరారు, భగవద్గీతను సంస్కృతము నుండి తెలుగులో శ్రీ వరప్రసాద్ టీచర్ సహాయముతో అనువదించిన మొట్టమొదటిసారిగా బ్రెయిలీ లిపిలో భగవద్గీతను అనువదించినందుకు కర్నూలు జిల్లా లైబ్రరీ సంస్థ నుండి అవార్డు కూడా పొందిన ఆలూరు మండలం హాలెబేడు లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో పనిచేస్తున్న బీటీ లక్ష్మన్న. నాటక రంగం: - 2013 నుంచి నంది నాటక ఉత్సవాలలో అనేక పాత్రలు పోషించి మంచి ప్రతిభ కనబరిచి అనేక అవార్డులు పొందిన కర్నూలు నివాసి జీవీ శ్రీనివాసరెడ్డి. కళా రంగం :- గత 45 సంవత్సరాలుగా సంగీతంలో సంగీత విద్యను బోధిస్తున్నారు. వీరి వద్ద శిక్షణ తీసుకున్న వారు దేశ విదేశాలలో పలు పోటీలలో పాల్గొని ప్రతిభను చాటుకొని అవార్డులు పొందారు. కడప రేడియో లో కూడా లలిత సంగీత కార్యక్రమాలు అందించారు. కర్నూల్ నివాసి సి.సరస్వతి. శాస్త్రీయ నృత్యం: - గత 14 సంవత్సరాలుగా కూచిపూడి అధ్యాపకులుగా పనిచేస్తున్నారు, కర్నూలు నివాసి టీవీ గంగాధరం. శాస్త్రీయ వాయిద్యం: - నాదస్వర విద్వాంసులు పలు కచేరీలలో ప్రతిభ చాటుకున్న కర్నూలు నివాసి ఎం గణేష్. క్రీడారంగం:- ఆధునిక ఒలంపిక్ పెంటతలస్ స్విమ్మింగ్ మరియు రన్నింగ్ క్రీడలలో 2024 లో ఈజిప్టులో జరిగిన ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీలలో మూడవ స్థానం పొందిన కర్నూల్ లోని బంగారు పేట నివాసి బి చరణ్ తేజ, రక్తదానంబీ- 102 సార్లు రక్తదానం చేసిన సామాజిక సేవ కర్త కర్నూల్ నివాసి జే బసవేశ్వర బాబ్జి. పాడి పరిశ్రమ: - 12 బుర్ర గేదెలతో 6 ఆవులతో రోజుకు 100 లీటర్ల పాలు ఉత్పత్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన యన్ తులసి రెడ్డి, కవి సమ్మేళనంలో పాల్గొన్న డాక్టర్ బి వి స్వరూప్ సింహా, కళ్యాణదుర్గం స్వర?లత, నరేంద్ర దీపక్, కెంగలి మోహన్, కరా?టక చంద్రమౌళిని, ఇనాయతుల్లా ను శాలువలతో సన్మానించి మెమెంటోళ్ల ను మంత్రి , కలెక్టర్ అందచేశారు.. అదే విధంగా సాంస్కృతి కార్యక్రమాలు, సంగీత కార్యక్రమాలు నిర్వహించిన వారికి, గురువయ్య బృందాలకు, మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, శాలువలు కప్పి జ్ఞాపికలు అందజేశారు... ౦ంకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు..

## గ్రామోత్సవము, వసంతాలతో విశ్వా వసు నామ సంవత్సరఉగాది పండుగ వేడుకలు



**దొర్నిపాడు మార్చి 30 పల్లె వెలుగ** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో విశ్వా వసునామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామంలో సీతారాముల విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహిస్తూ,వయసుకు సంబంధం లేకుండా వసంతాలు చల్లుకుంటూ ఘనంగా పండుగ వేడుకలను గ్రామ ప్రజలు ఆదివారం జరుపుకున్నారు ఈ సందరరేగా పురోహితులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పైరు పంటలు బాగా పండి పాడిపంటలతో సకల సౌభాగ్య అష్టైశ్వర్యాలతో ప్రజలు చల్లగా ఉండాలని పండుగ రోజు దేవాలయాల్లో పూజ నిర్వహించి భగవంతుని కృపకుపాత్రులు కావాలన్నారు గ్రాముతో వేడుకలను గ్రామ పెద్దలు ప్రజల సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ కలగాలి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**దొర్నిపాడు మార్చి 30 పల్లె వెలుగు** విశ్వా వసు నామనూతన సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం ఆర్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహించి ఆమె ఆశీస్సులు పొందారు ఆమెకు పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు, ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ భూమా కుటుంబం ఎల్లప్పుడూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు పొందుతూ ప్రజలకు సేవలు చేస్తున్నామన్నారు గోవిం దిన్నే గ్రామంలో వెలిసిన అమ్మలగన్న అమ్మ పెద్దమ్మ తల్లి జాతరను నిర్వహించి సుమారు 11 సంవత్సరాలు అవుతుందన్నారు మరల జూన్ 8 ,9 ,10 తేదీలలో పెద్దమ్మ జాతరను కొత్త పల్లె, గోవిం దిన్నే ప్రజలతోపాటు మండల ప్రజల సహకారంతో జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నా వంతు కృషి చేస్తానన్నారు ,భూమా కుటుంబము ప్రతి సంవత్సరం అమ్మవారిని దర్శించుకోవడం ఆన వాయితిగా వస్తుందిఅన్నారు పెద్దమ్మతల్లి ఆశీస్సులు దీవెనలు ప్రజలందరికీ కలిగి సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఊరూరా ఉగాది వేడుకలు

### -ఆయా గ్రామాల్లో పంచాంగం చదివిన పురోహితులు

### -కనుమరుగు అవుతున్న సంప్రదాయ ఉయ్యాలలు




**కొత్తపల్లి- పల్లె వెలుగు** మండలంలోని అన్ని గ్రామాలలో ఊరూఆ ఉగాది వేడుకలను ప్రజలు ఆదివారం సంతోషోత్సవాల నడుమ జరుపుకున్నారు. ప్రాతఃకాలం నుంచే మహిళలు, యువతులు ఉపవాసంతో దేవతా మూర్తులకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. గ్రామాలలోని ఆలయాలు భక్తుల పూజలతో అలరించాయి. సింగరాజు పల్లె గ్రామంలో కొలనుభారతి దేవి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ. కొత్తపల్లి మండల కేంద్రంలోని తాండవ మల్లేశ్వరస్వామి ఆలయంలో పురోహితులు శ్రీనివాస ఆచారి, మల్లీకార్జున ఆచారి, రామాలయంలో యాదవేని లక్ష్మీనరసయ్య శర్మ, ఇతరగ్రామాలలో ఆయా గ్రామ పురోహితులు తెలుగు సంవత్సరాధి నూతన పంచాంగ శ్రవణం చేశారు.

**కనుమరుగు అవుతున్న సంప్రదాయ ఉయ్యాలలు** గ్రామాలలో పూర్వం నుంచి ఉగాది వస్తే చాలు పెద్ద, పెద్ద చెట్లకు పెద్దలు, యువతి, యువకులు, చిన్నారులతో సహా ఉయ్యాలు వేసి గుంపులుగాఉండే ఊగుతూ పండుగను ఘనంగా చేసుకొనే వారు. ప్రస్తుత కాలానుగుణంగా ఆ సంప్రదాయ ఉయ్యాలలు చెదురు ముదురుగా తప్ప పూర్తిగా కనుమరుగు అయ్యాయి..



## భక్తులచే పూజ లు అందుకుంటున్న గ్రామదేవత అంకాలమ్మ దేవత

**దొర్నిపాడు మార్చి 30 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడుగ్రామంలో వెలిసిన గ్రామదేవత అంకాలమ్మ తల్లి ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు అంకాలమ్మ దేవతకు పురోహితులు ఇంద్రకంటి శశికాంత్ శర్మ భక్తులు తెచ్చిన కాయ ,కర్పూరాలను సమర్పించి హారతి ఇచ్చి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ సందరరేగా పురోహితులు మాట్లాడుతూ అంకాలమ్మ దేవత గ్రామ ఆడబిడ్డగా చెప్పబడిఇక్కడ కొలువై కొలిచేవారికి కొంగుబంగారంగా నిలిచి కోరికలు తీర్చుతుంది అని ఆయన అన్నారు క్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోండి

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



**ఆత్మకూరు మార్చి 30 పల్లె వెలుగు** :నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం భక్తిశ్రదలతో నిర్వహించే రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ పుర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.30 రోజులు ఎంతో నిష్టతో, భక్తిశ్రద్ధలతో ఉపవాసదీక్షలు, ప్రార్ధనలు చేసిన ముస్లీం సోదరులు ఎంతో సంతోషంగా జరుపుకునే రంజాన్ పండుగను కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. పండుగను పురస్కరించుకుని వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వరాలు కలిగేలా చూడాలని అల్లాహ్ ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## దళిత హక్కుల పరిరక్షణ సమావేశం





**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) మార్చి 30 :** కుప్పం మండలం నడుమూరు పంచాయతీ, బోధ గుట్టపల్లి గ్రామంలో దళిత హక్కుల పరిరక్షణ సమావేశం ఆదివారం కుప్పం తహసిల్దార్ చిట్టి బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. తహసిల్దార్ చిట్టిబాబు మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలనలో భాగంగా ప్రతినెల 30వ తేదీన దళిత వాడలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. అనంతరం బోధ గుట్టపల్లి గ్రామంలో తహసిల్దార్ తో పాటు కుప్పం అధికారులు దళిత హక్కుల పరిరక్షణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండల అభివృద్ధి అధికారి విజయ్, ఎమ్మార్పీఎస్ నేత ప్రకాష్, సోషల్ వెలోరే ప్రతినిధులు, గృహ నిర్మాణ పంచాయతీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సామాజిక సేవలు అభినందనీయం

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు




**కర్నూలు పల్లె వెలుగు**....నగరపాలక ఉద్యోగులు సామాజిక సేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ విషయమని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. ఆదివారం రామలింగేశ్వర్ నగర్ 17వ శానిటేషన్ డివిజన్ కార్యాలయంలో ఇంస్పెక్టర్ రాఘవేంద్ర అధ్వర్యంలో 42 మంది పారిశుధ్య కార్మికులకు వస్త్రాల బహూకరణ, చలివేంద్రం ప్రారంభోత్సవం, ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## నిరుపేదలకు కూరగాయలు పంపిణీ చేసిన శ్రీ సీతారామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్



**కల్లూరు పల్లె వెలుగు**......కల్లూరు మండలం పందిపాడు గ్రామం బి.ఆర్.రెడ్డి కాలనీ నందు ఉన్న శ్రీ సీతారామాంజనేయ చారిటబుల్ ట్రస్టు వారు ఉగాది పండుగ సందరరేగా కల్లూరు గ్రామ సమీపంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఈరోజు సాయంత్రం 5 గంటల సమయంలో కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది ట్రస్ట్ వారు సేవా విషయంలో అన్నిట ముందు ఉండడం గమనార్హం. ప్రతి అమావాస్యకు ట్రస్ట్ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ట్రస్ట్ చైర్మన్ వాసంతి మాట్లాడుతూ అలాగే ట్రస్టులో అనాధలను వృద్ధులను తల్లిదండ్రులు లేని పిల్లలను చేర్చుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వాసంతి సెక్రటరీ పవన్ కుమార్ కోశాధికారి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గీత్తా జయసూర్య.



**నందికొట్కూరు/లక్ష్మాపురం మార్చి 30 పల్లె వెలుగు)** పగిడ్యాల మండల పరిధిలో లక్ష్మాపురం గ్రామంలో ఆదివారం గ్రామ టిడిపి నాయకులు కుమ్మరి గోవిందు, సీఎం షమీన్ , మద్దిలేటి గౌడ్, బూషి గౌడ్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి బండలాగుడు ఎద్దుల పందాల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరయ్యారు. ఈ సందరరేగా గ్రామ టిడిపి నాయకులు గోవింద్, మద్దిలేటి గౌడ్, షమీమ్ ఎమ్మెల్యేను పూలమాలవేసి దృశ్యాలు వద్ద ఘనంగా సన్మానించి సాదరంగా స్వాగతం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య బండలాగుడు ఎద్దుల పందాల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు మరియు పందాల పోటీలు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగించడం హర్షించదగిన విషయం అన్నారు. బండలాగుడు ఎద్దుల పందాల పోటీలను గ్రామీణ ప్రజలు ఎంతో ఇష్టపడతారని, ఈ పోటీలను తిలకించడానికి గ్రామ ప్రజలు ఒకే చోట చేరి ఆసక్తి తిలకించడం పట్ల వారిలో సామాజిక చైతన్యం పెంపొందించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్ టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి,ప్రాతకోట గ్రామ నాయకులు డాక్టర్ నాగ శేషులు, మరియు కార్యకర్తలు గ్రామ ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు ఆలయాల్లో ఉగాది పర్వదిన వేడుకలు..



రుద్రవరం ప్రతినిధి మార్చి 30 పల్లె వెలుగు. రుద్రవరం మండల కేంద్రంలో పలు ఆలయాలలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పడమటి వీధి నందు గల శ్రీ ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి వారిని భక్తులు దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. కావున అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమాలలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఆలయ అర్చకులు వారణాసి గోపిశర్మ భక్తులకు పంచాంగ శ్రవణం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఆ విధాత ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంగా మత్స్యావతారం ధరించిన విషు?వు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందరరేగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణప్రతీతి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని అంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్మకం. అంతేకాకుండా వసంత రుతువు కూడా ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. అందుకే నూతన జీవితానికి నాందిగా ఉగాది పండుగను జరుపుకుంటారు శాలివాహనుడు పట్టాభిషక్తుడైన ఈ రోజు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర



గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనదినమే ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట' అని అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం కాగా.. ఆ యుగానికి ఆది యుగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది అని తెలియజేశారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉగాది వేడుకలు,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు. మార్చి 30 తెలుగు ప్రజల ప్రధాన పండుగ అయిన ఉగాది ఉత్సవాలు ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైభవంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక భర్త బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో అత్యంత శ్రద్ధగా నిర్వహించబడింది. ఈ వేడుకకు ప్రముఖ వేద పండితులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేద పండితుల సమక్షంలో పంచాంగ శ్రవణం నిర్వహించబడింది. తెలుగు విశ్వావసు నామ సంవత్సర పంచంగా పఠనం ద్వారా రాబోయే సంవత్సరంలోని విశేషాలను తెలియజేశారు. ఈ సందరరేగా ప్రముఖ వేద పండితులు ఉగాది పండుగ యొక్క ఆధ్యాత్మికత, పౌరాణికత, భవిష్యదృష్టి అంశాలపై ఉపన్యాసం చేశారు. ఉగాది" అంటే "ఉగ" (సంవత్సరం) ం "ఆది" (ప్రారంభం) అంటే సంవత్సరాది అని అర్థం. ఇది భారతీయ కాల గణన ప్రకారం సంవత్సర మొదటి రోజు అని తెలిపారు. బ్రహ్మ ఈ రోజు నుండి సృష్టిని ప్రారంభించారని, అందువల్ల ఉగాదిని సృష్టి దినోత్సవంగా పరిగణిస్తారని వివరించారు. పంచాంగ శ్రవణం ప్రాముఖ్యత గురించి వివరిస్తూ, ఈ రోజు కొత్త సంవత్సరంలోని గ్రహగతులు, రాశిఫలాలను పరిశీలించి, మంగళకార్యాలకు శుభ సమయాలను నిర?యించుకుంటామని చెప్పారు. ఉగాది పచ్చడి తినడం జీవితాన్ని సమతులంగా స్వీకరించడాన్ని సూచిస్తుందని, జీవితం తీపి, చేదు, కారం, పులుపు, వగరు, ఉప్పు రుచుల మాదిరిగా ఉంటుందని వివరించారు. దానం, జపం, ధ్యానం చేయడం మహా ఫలప్రదం అని, ఇష్టదైవానికి పూజలు, హోమాలు, వ్రతాలు చేస్తే శుభ ఫలితాలు పొందుతామని తెలిపారు. ఈ సందరరేగా బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా ఉగాది పండుగను వైభవంగా నిర్వహించాం. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి, అభివృద్ధి చెందాలి. ముఖ్యంగా రైతులకు, కూలీలకు, విద్యార్థులకు, మహిళలకు కొత్త సంవత్సరంలో సంతోషకరమైన మార్పులు రావాలి" అని ఆకాంక్షించారు. అలాగే,గత "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసింది మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల జీవితాల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించడం జరిగింది. మేము ఇప్పుడు ప్రతిపక్షంలో ప్రజల పక్షాన నిలబడి కొత్త సంవత్సరంలో ప్రజలకు మేలు చేస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి కె.గడ్డం లక్ష్మీనారాయణ రెడ్డి,రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె.రాజా శేఖర్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్,జిల్లా సమాచార హక్కు చట్టం విభాగం అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి.నజీర్ అహమ్మద్,నియోజకవర్గ సమాచార హక్కు చట్టం విభాగం అధ్యక్షులు రాజా శరత్,నియోజకవర్గ ఐటి విభాగం అధ్యక్షులు మాచాని సోమేశ్,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,కౌన్సిలర్ నీలకంఠ,పాల శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విశ్వనాథ్ రమేష్,సోమేశ్,చంద్ర శేఖర్,భాస్కర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,గడ్డం అంజి,గౌరవయ్యా మాభాష,మహబూబ్ బేగ్,పామయ్య, లతారెడ్డి,నాగేంద్ర,నరసింహులు,బి.బసిరెడ్డి,ప్రభాకర్,చుక్క మల్లేష్,లింగమూర్తి,బసవరాజు,నరసింహులు,లక్ష్మన్న,చంద్రశేఖర్ ఆచారి,రాముడు,సోషల్ మీడియా సభ్యులు షరీఫ్,రవికుమార్,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలి

## సీఐ శ్రీనివాసులు రెడ్డి..




మహానంది, మార్చి 30 పల్లె వెలుగు.): భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మహానంది పోలీస్ స్టేషన్లో మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..మహానంది పుణ్యక్షేత్రానికి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామి అమ్మవార్ల దైవదర్శనానికి వచ్చే వేలాదిమంది కన్నడ భక్తులకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భక్తులతో మర్యాదగా మెలగాలని,భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని,ఎప్పటికప్పుడు నిర?యాలు తీసుకుంటూ, భక్తులకు శులభ దర్శనం అయ్యేందుకు కోసం,విధిని విద్యుక్త ధర్మాన్ని సక్రమంగా పాటించాలని సూచించారు.అనంతరం పలు సలహా, సూచనలు చేశారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ భూముల వేలంలో దళితులను అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



కొత్తపల్లి- పల్లె వెలుగు. మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో దేవాలయ భూముల వేలం లో దళితులను పాల్గొనకుండా అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకుని దేవాల భూముల వేలంలో దళితులకు అవకాశం కల్పించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు పి ఏసన్న సమతా సైనిక్ దళ్ నాయకులు సగినేల సురేష్ డిమాండ్ చేశారు ఆదివారం నాడు వేలం పాటకు వెళ్లిన దళితులు నక్క జాన్ పగిడిమాని శేఖర్ లు కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సింగరాజు పల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయ భూమిని వేలం వేయాలని గ్రామంలో దండోరా వేయించారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో వేలంపాటకు వెళ్లిన నక్క జాన్ వేలంపాటలో పాల్గొని సుబ్బారెడ్డి కంటే ఒక వెయ్యి రూపాయలు అదనంగా పాట పాడాడు ఈ సందరరేలో వేలం పాట నిర్వహిస్తున్న కుమ్మరి కురుమూర్తి మాల మాదిగలు పాడడానికి లేదు మేమందరం మాట్లాడుకున్నాం మీరు వేలంపాట నుండి వెనక్కి వెళ్లిపోవాలని వేలంలో పాల్గొనకుండా అడ్డుకున్నారని ఆరోపించారు అడ్డుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్వహించిన వేలాన్ని రద్దుచేసి మళ్లీవేలంపాటనిర్వహించిదళితులకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నక్క ప్రసాద్ మారేడు బాలరాజు నక్క బాలరాజు దేవకుమార్ గిరిబాబు కళ్యాణ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## మహానంది మండలంలో వైభవంగా ఉగాది వేడుకలు



మహానంది మార్చి 30 పల్లె వెలుగు. మహానంది మండలంలో ఉగాది పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెలుగు సంవత్సరం విశ్వావసు నామ సంవత్సరం సందరరేగా మహానంది మండల కేంద్రం తిమ్మాపురం,అబ్బీపురం గ్రామాల్లో ఆలయాల్లో స్వామివార్లకు,గ్రామ దేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం ధూప నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు.ఆయా ఆలయాల దగ్గర నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.పలువురు భక్తులు చల్లని మజ్జిగ,నీరు పంపిణీ చేశారు.



## ముస్లింలకు పవనన్న రంజాన్ తోఫా పంపిణీ




మహానంది, మార్చి 30పల్లె వెలుగు.- మహానంది మండలంలోని ఆర్ఎస్ గాజులపల్లి,ఎంసీ ఫారం గ్రామాల్లో ముస్లిం ప్రజలకు పవనన్న రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేశారు.ఆదివారం జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ సందరరేగా ముస్లిం ప్రజలకు 30 కిట్లను అందజేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ పేరు మీద పవనన్న రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా,ప్రతినిత్యం పేదలకు చేదోడు వాదోడుగా, ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ, పేదలకు అండగా నిలుస్తున్నారని మండలంలోని ప్రజలు పలువురు అభినందిస్తున్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, మహేశ్వరయ్య, చక్రపాణి, శివ, మహేష్ బోణాసి ప్రసాద్, వేణు వెంకటేష్, శ్రీను, కళ్యాణ్,అలగాని మణిబాబు,చిన్న కుళాయి, వుసేనాలం పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన సర్పంచ్ కల్లే శ్రీలక్ష్మి



మహానంది మార్చి 30 (పల్లె వెలుగు.):- పవిత్ర రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తుందని,ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయతను పెంపొందిస్తుందని సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వీరారెడ్డి,పగడాల నాగరాజు,పెద్ది శ్రీనివాసులు,కుంపటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 30 పల్లె వెలుగు. గంగమ్మ అమ్మవారిని ఉగాది పండగ సందరరేగా ఆదివారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయఅర్చకుడు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారితీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు అంతకుముందు అక్కడికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నానికి వైకాపా కౌన్సిలర్లు నాయకులు ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి...

## రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి బాటలు వేయాలి...

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...



ప్రొద్దుటూరు పల్లె వెలుగు. ప్రతినిధి మార్చి 30 ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆయా కార్పొరేషన్లలో నిధులు కేటాయించి ఇంటర్వ్యూలు కూడా అయిపోవడం జరిగింది, అయితే ఇంతవరకు ఎస్సీ కార్పొరేషన్ లో ఎస్సీల అభివృద్ధికి ఇంతవరకు నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ లో ఆయా సంబంధిత అభివృద్ధి స్కీమ్స్ కు నిధులు కేటాయించి ఎస్సీల అభివృద్ధికి బాటలు వేయాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం...

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య



నందికొట్కూరు మార్చి 30( పల్లె వెలుగు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం పగిడ్యాల మండల పరిధిలోని పాతకోట గ్రామానికి చెందిన బన్నెల శేషమ్మకు మంజూరైన 37,551రూపాయల చెక్కును ఎమ్మెల్యే గిత్త జయసూర్య వారి స్వగృహానికి వెళ్లి స్వయానా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి, మండల కన్వీనర్ పలు చాని మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కడియం వెంకటేశ్వర్లు యాదవ్, గ్రామ టిడిపి నాయకులు డాక్టర్ నాగ శేషులు, వెంకట్ రెడ్డి, హుస్సేన్ సాహెబ్, సాంబశివుడు, ఇస్మాయిల్, మా భాష, తలారి శ్రీను, దత్తు, ప్రతాప్, మిద్దె బాబు, ఈశ్వరయ్య, ఈదుల కర?, కరా?కర్, పుల్లయ్య, మహేష్, నాగార్జున మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం సహాయనిది కొండంత భరోసా.

### పేదలకు వరం లాంటిది సీఎం రిలీఫ్ ఫండ్.

### టిడిపి నేత గౌరు, ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



నందికొట్కూరు మార్చి 30( పల్లె వెలుగు. ముఖ్యమంత్రి సహాయ నిధి రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సహాయం కోసం బాధితులు తమ ఆరోగ్యాన్ని మరింతగా మెరుగుపరుచుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలో కర్నూలు ఉమ్మడి జిల్లాల టిడిపి సీనియర్ నేత నందికొట్కూరు ఇంచార్జ్ టిడిపి నేత గౌరు వెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గిత్తజయసూర్య గ్రామానికి చెందిన వడ్డే లక్ష్మీదేవి 1,62, 000, మరియు సయ్యద్ రంజాబి 3,07,684 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు వారు సంయుక్తంగా వారి చేతుల మీద అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టిడిపి నేత మండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మద్దూరు సర్వోత్తమ్ రెడ్డి, ఖాజా హుస్సేన్, పుల్లన్న, లాడెన్, రాంబాబు, పలుచాని మహేశ్వర్ రెడ్డి, పగడం సోమశేఖర్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డివాముకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

పల్లె వెలుగు. మార్చి 30 డోన్ మండలం ఎర్రగుంట గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే బాధితుడు తిమ్మయ్య తెలిపిన కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తనకు చెందిన గడ్డివాముకు నిప్పి పెట్టారు. సుమారు 70 వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు రైతు పేర్కొన్నారు. ప్రభుత్వం తనకు ఆదుకోవాలని కోరాడు.



# ఉగాది పండుగ అందరి జీవితాలలో సుఖసంతోషాలతో వెల్లివిరియ్యాలి





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో , మార్చి 30, పల్లె వెలుగు** విశ్వావసు నామ నూతన సంవత్సరంలో జిల్లా అన్ని రంగాలలో పురోగమించి, అందరి జీవితాలలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఆదివారం విష? ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో ఘనంగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం శాసనసభ్యులు మరియు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా నీటి సంఘం అధ్యక్షులు మురళీక ృష? రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టరుకు మంగళ వాయిద్యాల నడుమ దేవాదాయ ధర్మాదాయ శాఖ, వేద పండితులు, అర్చకులు స్వాగతం పలికగా, ఉగాది పండుగ సందరరేగా గోమాతకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతిని వెలిగించి విశ్వావసు నామ ఉగాది వేడుకలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందరరేగా జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడిలో తీపి, చేదు, పులుపు, ఉప్పు, కారం, వగర, ఎలా అయితే ఉంటాయో మన జీవితంలో వచ్చే మంచి, చెడులను సమానంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఉగాది పర్వదినం రోజున భగవంతుడు, మావుళ్ళమ్మ తల్లి ఇచ్చిన ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలు ఆనందంతో అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంతో వ్యాపారాల అభివ ృద్ధితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకాంక్షించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.

భీమవరం శాసనసభ్యులు మరియు పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ విశ్వావసు నామ ఉగాది సందరరేగా అన్ని రంగాల వారికి శుభం కలగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా అభివ ృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క ృషి చేస్తున్నరన్నారు. ఇంత వైభవంగా ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వావాస నామ సంవత్సరం గ్రహ స్థితులు అందరికీ అనుకూలంగా ఉన్నాయని, అందువల్ల అందరం సమిష్టిగా క ృషిచేసి పశ్చిమగోదావరి జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్దాం అన్నారు. ప్రతిభావంతులైన కవులను, కళాకారులను సన్మానించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అధికారులు మరింత కష్టపడి పనిచేసి జిల్లాను అభివ ృద్ధి పథంలో నడిపించాలన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ కనుల పండుగగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు జరుగుతున్నాయని, పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సంవత్సర పంచాంగం ప్రతి రంగానికి అనుకూలంగా ఉన్నందున ధైర్యంతో ముందుకు వెళ్దామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేస్తే చేపట్టిన ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుంది అని అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఈమని రామచంద్రా స్వామి పంచాంగ శ్రవణం వినిపించారు. విశ్వావసు నామ సంవత్సరంలో ఆర్థికంగా, రాజకీయ, సామాజికంగా, అన్ని వర్గాల వారికి అనుకూలంగా ఉంటుందని, పాల ఉత్పత్తులు, మత్స్య సంపద, పంటలు సమ ృద్ధిగా పండి దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. వేద పండితులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శాసనసభ్యులు జిల్లా అధికారులకు వేద ఆశీర్వచనాలు అందించి ఆశీర్వదించారు. పలువురు కవులు కవి సమ్మేళనం నిర్వహించి ఆహుతులను ఉత్సాహపరిచారు. కవి సమ్మేళనంలో భీమవరంకి చెందిన డి.రామనాగేశ్వర రావు, పంపన సాయిబాబు, చిర్రావూరి లక్ష్మీనారాయణ, కాళ్లకూరిశర్మ వేదికపై వారి చూపిన సాహిత్య పట్టమను అభిమానులను, అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలరించిన సాంస్క ృతిక కార్యక్రమాలు వండర్ కిడ్స్ పాఠశాల విద్యార్థులచే భరతనాట్యం భారతీయ విద్యా భవన్ పాలకొల్లు విద్యార్థులచే ఈ ఉగాది పండుగ క్లాసికల్ డాన్స్, శ్రీ చైతన్య స్కూల్ భీమవరం విద్యార్థులచే అలరుల కురియగా కూచిపూడి న ృత్యం, శ్రీ ఉమా కూచిపూడి నాట్య కళాక్షేత్రం భీమవరం వారిచే ఓం శార్వాణి– ఓం రుద్రాణి, కూచిపూడి న ృత్యం, శ్రీ చైతన్య స్కూల్ భీమవరం విద్యార్థులచే మూషిక వాహన కూచిపూడి న ృత్యం, శ్రీ ఉమా కూచిపూడి నాట్య కళాక్షేత్రం వారిచే స్వాగతం కూచిపూడి న ృత్యం, శ్రీ చైతన్య స్కూల్ భీమవరం విద్యార్థులచే అవురా అవురా కూచిపూడి న ృత్యం, శ్రీ ఉమా కూచిపూడి నాట్య కళాక్షేత్రం భీమవరం వారిచే శంభో కూచిపూడి న ృత్యం, శ్రీ బార్డోలి స్కూల్ విద్యార్థులచే శివతాండవం నిత్యం ఆద్యాంతం సబికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చివరిగా కవులను, కళాకారులను, సంఘ సేవకులను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా శాలువా కప్పి, మెమెంటో, సర్టిఫికెట్ను అందజేసి ఘనంగా సన్మానించారు. ఆహుతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ క ృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో ఉగాది వేడుకలను మరింత శోభాయమానంగా జిల్లా యంత్రాంగం తరపున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం శాసనసభ్యులు మరియు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా నీటి సంఘం అధ్యక్షులు మురళీక ృష? రాజు, జిల్లా దేవాదాయశాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కళాకారులు, కవులు, విద్యార్థులు, చిన్నారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# త్యాగానికి ప్రతీక రంజాన్..

## ముస్లిం లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి..



**ఏలూరు చీఫ్ బ్యూరో నూజివీడు,మార్చి,30: పల్లె వెలుగు** పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర గ ృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో, ఆనందంగా పండుగ చేసుకోవాలన్నారు. అల్లాహ్ దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# వైభవంగా ఉగాది కవి సమ్మేళనం

## అలరించిన సాంస్కృతి కార్యక్రమాలు

## పండితులకు, ఆదర్శ రైతులకు, కళాకారులకు సత్కారం

## కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ





**ఏలూరు చీఫ్ బ్యూరో ,మార్చి,30: పల్లె వెలుగు** విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు సందరరేగా ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 62 సంవత్సరాలు పైబడి వయసు కలిగిన 3 అర్చకులు, ఒక వేద పండితుడికి నగదు పురస్కారాలు అందించారు. ముదినేపల్లి మండలం మండవల్లి శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం అర్చకులు గూడూరు శ్రీనివాసరావు, ఏలూరు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం కందుకూరి రామ బ్రహ్మానందం, ముసునూరు శ్రీ వెంకటాచల స్వామి వారి దేవస్థానం అర్చకులు వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులు, కైకలూరు మండలం శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం సప్త శతీ పారాయణదారు వెంకట నాగ శ్రీధర్ శాస్త్ర లనునగదు పురస్కారాలతో జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ ఘనంగా సత్కరించారు. వ్యవసాయ ఉద్యాన శాఖలో ఆదర్శ రైతులు ఆడం మిల్లికి చెందిన మలకపల్లి వీరరాఘవయ్య, కొయ్యలగూడెం చెందిన మద్దుకూరి క ృష?, దెందులూరు మండలం సీతంపేటకు చెందిన పర్వతనేని రామక ృష?, పెదవేగి మండలం లక్ష్మీపురం లో ఆర్గానిక్ ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న ఉప్పలపాటి చక్రపాణి, పెదవేగి మండలం రాట్నాలకుంట లో కొబ్బరి కోకో సాగు చేస్తున్న సింహాద్రి గోపాలక ృష? లను జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి,జడ్పీ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ శాలువా పూలదండలతో సత్కరించి జ్ఞాపిక ప్రశంసా పత్రాలను అందజేశారు. పౌరాణిక సాంఘిక సంగీతం గాయనీ గాయకులకు, పెయింటింగ్ రంగాల్లో బొడ్డేపల్లి అప్పారావు, షేక్ మహబూబ్ సుభాని, వి. రామాంజనేయులు, పూనెం జయ సాయి శ్రీను, టి రమ్యక ృష?, కళ్యాణి, వి. కామరాజు, ఘంటాసాల పెద్దిరాజు, ఎడవల్లి వెంకటరమణ, మాండవ రాజగోపాలక ృష?, బి కే బిందు, కామ సోమరాజు (సొమ్లు నాయక్), గండికోట రాజేష్ లను, వ్యాఖ్యాతిగా వ్యవహరించిన ఆర్టీసీ పిఆర్ఓ కె.ఎల్.వి.నరసింహారావు లను శాలువా,పూలమాలతో సత్కరించి జ్ఞాపిక,ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఐటీడీఏ పీవో రాములు నాయక్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, సెట్ వెల్ సీఈవో ప్రభాకర్ రావు, డి ఆర్ డి ఏ పి డి ఆర్ విజయ రాజు, సహాయ పర్యాటకశాఖ అధికారి పట్టాభి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సంప్రదాయబద్ధంగా “శ్రీ విశ్వావసు” నామ సంవత్సర “ఉగాది” ఉత్సవాలు

**- : కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి, జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,జిల్లా అధికారులు..**

**- : సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కా, పంచెకట్టు, కండువాలు ధరించి హాజరైన పలువురు జిల్లా అధికారులు ..**

**- : ప్రత్యేక పూజలు, ఉగాది పచ్చడి సేవనం, కవి సమ్మేళనం, పంచాంగ శ్రవణం, సాంస్క ృతిక కార్యక్రమాలతో ఘనంగా ఉగాది ఉత్సవాలు నిర్వహణ..**

**- : అన్ని రంగాల్లో జిల్లాని ప్రగతి బాటలో తీసుకెళ్లేందుకు కృషి**

**- : జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి, జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ-**



**ఏలూరు, చీఫ్ బ్యూరోమార్చి 30 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఏలూరు లోని గిరిజన భవన్ లో ఆదివారం ఉగాది వేడుకలు - 2025 కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ,జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి,డి ఆర్ వో వి. విశ్వేశ్వరరావు, ఐ టి డి ఏ పిఓ రాములు నాయక్, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కా, పంచెకట్టు, కండువాలు ధరించి పలువురు జిల్లా అధికారులు హాజరయ్యారు.

అనంతరం గిరిజన భవనంలో ఉగాది ఉత్సవాలను పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జ్యోతి ప్రజ్వలన గావించి జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి ప్రారంభించారు.

తదనంతరం నాట్యాచార్య గండికోట రాజేష్ శిష్య బ ృందం, ఐటీడీఏ కి చెందిన బాలికలు, నిర్వహించిన సాంస్క ృతిక ఆకట్టుకున్నాయి.

ఆ తరువాత జటావల్లభూల సాయిరాం ఆధ్వర్యంలో ఇలింద్ర పర్తి శ్రీనివాసరావు, డాక్టర్ విప్పర్తి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి, పట్టా సుదర్శనాచార్య లతో కవి సమ్మేళనం ఆద్యంతం ఆసక్తిగా సాగింది. అనంతరం శ్రవణానందంగా సుదర్శన శ్రీనివాస ఆచార్యులు పంచాంగ శ్రవణం చేశారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాస్త్రోక్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉగాది ఉత్సవాలు ఏర్పాటు చేశామన్నారు.

ఉగాది వేడుకల్లో చాలామంది అధికారులు ప్రజలు సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరు కావడం ఆనందంగా ఉందని వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఉగాది వంటి పండుగలు నిర్వహించుకోవడం ముఖ్య ఉద్దేశం

మన సంస్క ృతి సాంప్రదాయాలు మన మూలాలను మర్చిపోకుండా ఆనందోత్సాహాలతో పండుగ నిర్వహించుకుంటున్నామన్నారు. ఉగాది వేడుక ప్రాంగణాన్ని మామిడి అరటికాయలు చెరుకుగడలతో చక్కగా అలంకరించుకోవడంతోపాటు ఆంధ్ర కల్చర్ తో చాలామంది దోతీలు చీరలు ధరించి వేడుకలకు హాజరవ్వడం హర్షదాయకమన్నారు. ప్రజలకు సహాయకారిగా ఉంటూ ప్రజాసేవ ద్వారా గౌరవం పొందటమే నాకు అత్యంత త ృప్తిని కలిగిస్తుంది అన్నారు. ఆ దిశగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తామన్నారు. కొత్త సంవత్సరంలో అందరూ క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.

3వ కలెక్టర్ల కానారేన్స్ లో అత్యంత తొందరగా రాష్ట్రాన్ని అభివ ృద్ధి బాటలో నిలిపేందుకు ముఖ్యమంత్రి తపన పడుతున్నారని, అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు చిత్తశుద్ధితో వేగంగా పనిచేయాలన్నారు. అన్ని రంగాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చిత్తశుద్ధితో క ృషి చేయాలన్నారు. గత ఏడాది కంటే మరింత మెరుగైన క్రమంలో ప్రజలకు సేవలు అందించేందుకు తనతో పాటు జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ ఈ సందరరేగా హామీ ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వ అమలు చేసే అన్ని సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలను నూరు శాతం ప్రజలకు చేరవేస్తామని ఆమె స్పష్టం చేశారు.

జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా ఆనందంగా ఉండాలని, జిల్లా అభివ ృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.అన్ని రంగాల్లో జిల్లాని ప్రగతి బాటలో తీసుకెళ్లేందుకు క ృషి చేయాలని, ఇందులో అందరూ భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి, జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ లకు, వేద పండితులు, అర్చక స్వాములు సుదర్శన శ్రీనివాసచార్యులు, గూడూరు శ్రీనివాసరావు కందుకూరి రామ బ్రహ్మానందం తుములూరు వెంకట నాగ శ్రీధర్ శాస్త్రి లచే వేదఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలోడిఆర్డిఏ పిడి ఆర్ విజయ రాజు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు,సెట్వెల్ సీఈవో ప్రభాకర్, ఉద్యాన శాఖ డిడి ఎస్ రామ్మోహన్. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, డీఈవో పి. లక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి.శారద, డిపిఆర్ఓ ఆర్ వి ఎస్ రామచంద్రరావు, ఇరిగేషన్ ఎస్ ఈ పి. నాగార్జున రావు, డాక్టర్ మల్లికార్జునరావు,సహాయ పర్యాటక శాఖ అధికారి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ హెచ్‌సీయూ వద్ద నేడు కూడా ఉద్రిక్తత



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళనలు తీవ్రరూపుదాల్చుతున్నాయి. వేలాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిన్నటి నుంచి నిరసన తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో, ఇవాళ విశ్వవిద్యాలయం ఆవరణలో చెట్లను తొలగించడానికి ప్రభుత్వం పూనుకోవడంతో వివాదం మరింత ముదిరింది.

నేడు కూడా హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. చెట్లను తొలగించేందుకు అధికారులు తీసుకువచ్చిన జేసీబీలను విద్యార్థులు అడ్డుకున్నారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థుల అరెస్టులను తెలంగాణ ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే విద్యార్థులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. యూనివర్సిటీకి చెందిన సుమారు 500 ఎకరాల భూమిని గత 50 ఏళ్లలో వివిధ కారణాలతో ప్రభుత్వం వెనక్కి తీసుకుందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. మొదట్లో 2,300 ఎకరాలలో హెచ్‌సీయూ ఉండగా, ప్రస్తుతం యూజీసీ లెక్కల ప్రకారం 1800 ఎకరాలు మాత్రమే ఉందని వారు పేర్కొంటున్నారు.

# శ్రీ విశ్వవసునామ ఉగాది.. సుఖ సంతోషాలతో సాగాలి





## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కలెక్టరేట్ సభా భవన్ లో ఘనంగా ఉగాది వేడుకలు పంచాంగ శ్రవణం..పఠనం చేసిన సొట్టు సాంబమూర్తి

**వైఎస్ఆర్ జిల్లా కడప, చీఫ్ బ్యూరో మార్చి 30 పల్లె వెలుగు** శ్రీ విశ్వవసునామ ఉగాది తెలుగు నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సాగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు.

ఆదివారం జిల్లా కలెక్టరేట్ లోని సభాభవన్ లో...దేవాదాయ ధర్మాదాయ శాఖ,పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శ్రీ విశ్వవసునామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని.. సంస్కృతాంధ్ర సాయితీ పురాణ పండిట్ విద్వాన్ సొట్టు సాంబమూర్తి వారిచే పంచాంగ పఠనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాసరావు లు సంప్రదాయ వస్త్రధారణతో హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ఈ తెలుగు సంవత్సరం.. అందరి కుటుంబాల్లో పరిపూర?మైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలన్నారు.అలాగే సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని అభిలశించారు. ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకమని సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు మరింత సంతృప్తస్థాయిలో అధికారులు అందజేయాలన్నారు. మరోసారి జిల్లా ప్రజలకు శ్రీ విశ్వవసునామ ఉగాది శుభాకాంక్షలు కలెక్టర్ తెలిపారు.

**పంచాంగ శ్రవణం** సంస్కృతాంధ్ర సాయితీ పురాణ పండిట్ విద్వాన్ సొట్టు సాంబమూర్తి .. పంచాంగ శ్రవణం చేస్తూ.. ప్రతి ఏడాది చైత్ర మాసం శుక్ల పక్షం పాడ్యమి తిథి నాడు తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు.ఈ ఏడాదిని శ్రీ విశ్వావసు నామ సంవత్సరంగా జరుపుకుంటున్నామన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అనగా విశ్వానికి సంబంధించినదన్నారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం అన్ని రంగాల వారికి శుభసూచకమని,కరవు కాటకాలు లేకుండా ప్రతి ఒక్కరూ భోగభాగ్యాలతో తులతూగుతారని, పంటలు బాగా పండేలా వాతావరణం అనుకూలిస్తుందన్నారు.జ్యోతిష్యము పంచాంగం అంటే భవిష్య శాస్త్రమని రాబోయే సంవత్సరంలో జరగబోయే కాల జ్ఞానం గురించి తెలుపుతుందన్నారు.ఈ కొత్త ఏడాదిలో అందరికీ శుభ ఫలితాలు రానున్నాయన్నారు. ప్రభుత్వాలకు అధికారులకు మధ్య సమన్వయం బాగా ఉంటుందన్నారు. భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు (ఆరు రుచులు) జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలకు సంకేతాలనీ. కొత్త ఏడాదిలో అడుగుపెట్టిన అందరూ మంచి, చెడు ప్రతి అనుభవాన్ని సమానంగా స్వీకరిస్తూ ముందుకెళ్లాలనేదే ఉగాది పచ్చడి తినడం వెనక ఉన్న పరమార్థం అన్నారు.అనంతరం రాశిఫలాల గురించి చదివి వినిపించారు. ముందుగా వేద పండితులు జిల్లా కలెక్టర్ కు పూర?కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పంచాంగాన్ని ఆవిష్కరించారు. జిల్లాలో నలుగురు పండితులకు ఉగాది పురస్కారాలు ప్రదానం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది సనాతన ధర్మానికి విశేష సేవలు చేసిన వేదపండితులకు అర్చకులకు, కవులకు అందించే ఉగాది పురస్కారాలు- 2025.. జిల్లాకు చెందిన నలుగురికి వరించాయి. ఈ సందఠరేగా.. ప్రొద్దుటూరుకు చెందిన శ్రీనివాసచార్యులు,పులివెందులకు చెందిన కలుబండి రామకుమార్ శర్మ, కడప కు చెందిన గోపాలకృష? శర్మ, సొట్టు సాంబమూర్తి శర్మ లకు.. దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా.. ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి రూ.10 ,116 లు పారితోషికం, ప్రశంసా పత్రం, కండువాలను.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిలతో కలసి అందజేశారు.అనంతరం.. ఉత్తమ అర్చకులు ఎస్.నరసింహ బట్టార్, బి.చంద్రమౌళి శర్మ, ఎన్.శశిధర్ లకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అలరించిన సాంప్రదాయ, సాంస్కృతిక,కవి సమ్మేళన కార్యక్రమాలు ఉగాది వేడుకల్లో ముద్ర అకాడమీ లహరి బృందం చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. అనంతరం వారిని జిల్లా కలెక్టర్ సత్కరించారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మూల మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ,పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి, సంప్రదాయ ప్రసాదాలను సభికులందరికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,దేవాదాయ సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు,డ్వామా పిడి ఆదిశేషా రెడ్డి, పర్యాటకశాఖ అధికారి సురేష్ ,జిల్లా వ్యవసాయ శాఖా జేడి నాగేశ్వరరావు , డి ఆర్ ఎఫ్ ఓ ధర్మారావు,కలెక్టరేట్ ఏఓ విజయ్ కుమార్,సెక్షన్ సూపర్ ఇన్ టెన్ డెంట్లు,అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగు కథనానికి స్పందన

## విద్యార్థులకు సరైన భోజనం అందించకుంటే చర్యలు తీసుకుంటాము ఎంపీడీవో పుల్లయ్య




**నందవరం పల్లె వెలుగు: మార్చి 30** నందవరంలో ఎస్సీ బీసీ వసతి గృహంలో విద్యార్థులకు భోజనం సరిగ్గా లేక అల్లాడిపోతున్నారని పల్లె వెలుగు పత్రికలో రాసినటువంటి కథనానికి అధికారుల నుంచి స్పందన వచ్చింది. శనివారం ఎంపీడీవో పుల్లయ్య ఎస్సీ బీసీ వసతి గృహాన్ని తనిఖీ చేశారు.మీకు సరైన భోజనం అందిస్తున్నారా,మజ్జిగ అరటి పండ్లు ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులను అడగగా భోజనం సరిగ్గా లేదని,నీటి కొరత,బాత్రూమ్ లు సరిగ్గా లేవని తెలిపారు.వంట ఏజెన్సీ,హాస్టల్ వార్డెన్ పై మండిపడ్డారు.ఇలాంటి సమస్యలు మరోసారి పునారావృతమైతే హాస్టల్ వార్డెన్, వంట ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటామని అని అన్నారు.నీటి కొరత,బాత్రూమ్ ల సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు ఎంపీడీవో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యు ఆర్ డి సందీప్,హాస్టల్ వార్డెన్ కిరణ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు





# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా ఉగాది వేడుకలు




## 'మహానందీశ్వరుని ఆదాయ వనరులు పెరుగుతాయి' వర్షాలు సమృద్ధిగా పడి,పంటలు బాగా పంటల దిగుబడి పెరుగుతుంది వేదపండితులు రవిశంకర్ అవదాని

**మహానంది మార్చి 30పల్లె వెలుగు):-** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ మహానందీశ్వర స్వామివారికి ఈ ఏడాది ఆదాయం పుష్కలంగా ఉంటుందని వేద పండితులు రవిశంకర్ అవధాని పేర్కొన్నారు.ఆదివారం మహానంది క్షేత్రంలో ఉగాది పండుగ సందఠరేగా లోకక ళ్యాణార్థం గణపతి పూజ,పుణ్యాహవాచనం నిర్వహించి ఉత్సవమూర్తులకు తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం పంచాంగ శ్రవణాన్ని వినిపించారు.ముందుగా కళావేదిక వద్ద శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి వేదపండితులు,అర్చకులు ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డిచే ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.పూజలు అనంతరం పంచాంగ శ్రవణాన్ని వినిపించారు.వేద పండితులు మాట్లాడుతూ విశ్వావసు నామా సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా పడి,పంటలు బాగా పండుతాయని,గిట్టుబాటు ధర నామమాత్రంగా ఉన్నా రైతులు సుభిక్షంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు రెడ్డి,ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి,ఏఈఓ మధు,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# "రంజాన్" పండుగ శుభాకాంక్షలు.

## మొల్ల రబ్బాని. మున్సిపల్ వైస్ చైర్మన్.



**నందికొట్కూర్ మార్చి 30( పల్లె వెలుగు)** సామరస్యానికి,సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ అత్యంత క్రమశిక్షణతో నిష్టతతో రంజాన్ ఉపవాస దీక్షలను ముగించుకొని ఈద్ ఉల్ ఫితర్ వేడుక జరుపుకుంటున్న ముస్లిం సోదరీ సోదరీమణులందరికీ రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నియోజవర్గ ప్రజలందరి జీవితంలో "అల్లా " ఆనందం నింపి అష్ట ఐశ్వర్యాలతో సుఖశాంతులతో జీవించాల ఆశీర్వాదం ఉండాలని వారు ఆకాంక్షించారు.

# నా రాజకీయ జీవిత కథను నేనే రాశా

## సినిమాల్లో హీరోలు చేసేవి నేను నిజజీవితంలోనే చేశా.. విద్యార్థి నేతగా ఉన్నప్పటి నుంచే నాపై కుట్రలు డైరెక్టర్ రామానుజం చెప్పిన కథ.. నా నిజజీవితానికి దగ్గరగా ఉంది అందుకే సినిమా చేయాలని నిర?యం

## జగ్గారెడ్డి.. ఎ వార్ ఆఫ్ లవ్ కార్యాలయం ప్రారంభోత్సవంలో తూర్పు జగ్గారెడ్డి టీజర్‌ను విడుదల చేసిన యూనిట్



"సినీ హీరోలు ఎవరో రాసిన కథల్లో నటిస్తుంటారు. ఆయా సినిమాల్లో పోలీసులను కొట్టినట్లు.. వారితో ఫైటింగ్ చేసినట్లు నటన చేస్తుంటారు. కానీ ఇవన్నీ నేను నా నిజజీవితంలో చేశా! నా రాజకీయ జీవిత కథను నేనే రాసుకున్నా!" అంటూ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. తాను విద్యార్థి నాయకునిగా ఉన్నప్పటి నుంచే తనపైన ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం 'జగ్గారెడ్డి.. ఎ వార్ ఆఫ్ లవ్' సినిమా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డితో పాటు ఆయన భార్య, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి, ఈ సినిమా నిర్మాత, జగ్గారెడ్డి కూతురు జయలక్ష్మిరెడ్డి, కుమారుడు తూర్పు దత్తసాయి, దర్శకుడు రామానుజం తదితరులు పాల్గొన్నారు. ఈ సందఠరేగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఈ సినిమాలో తానూ ఒక పాత్రలో నటిస్తున్నానని, అయితే తన నిజజీవితంలోని కొన్ని సంఘటనలను కూడా ఇందులో చూపిస్తున్నామని తెలిపారు. ఈ సినిమా చేయడానికి మూల కారకుడు దర్శకుడు రామానుజమన్నారు. ఓ వేడుకలో తనను కలిసిన రామానుజం.. కొన్ని సంవత్సరాల పాటు శ్రమించి రాసుకున్న కథను వినిపించారని, అందులో తనను నటించాలని కోరారని వెల్లడించారు. సినిమాలో తాను పోషించాల్సిన పాత్ర గురించీ వివరించారని, ఆ పాత్ర తన నిజజీవితానికి దగ్గరగా ఉండటంతో ఆ సినిమాలో నటించేందుకు అంగీకరించానన్నారు. ఈ సందఠరేగా తనపై రూపొందించిన పోస్టర్‌ను రామానుజం చూపించారన్నారు. అది తనను బాగా ఆకర్శించిందన్నారు. రాజకీయాల్లో తాను పోషించిన పాత్ర, సాధించిన విజయాలను ఈ సినిమాలో చూపించనున్నట్లు చెప్పారు. "నా రాజకీయ జీవితానికి సంబంధించి కథ, స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ అంతా నాదే. అలాగని నా గురించి నేను ఎక్కువగా ఊహించుకోను. విద్యార్థి నాయకునిగా మొదలైన నా రాజకీయ ప్రయాణం.. రాష్ట్ర నేత అయ్యేదాకా వచ్చిందంటే.. అందులో చాలా మలుపులు ఉన్నాయి. ఈ ప్రయాణమంతా సినిమా కథలో కనపడుతుంది" అని చెప్పారు. తన కూతురు జయలక్ష్మిరెడ్డి ఆలోచనలు.. తన ఆలోచనలకు దగ్గరగానూ ఉంటాయని ఆయన చెప్పారు. జయలక్ష్మిరెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి జగ్గారెడ్డి జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను తెరపైన చూడబోతున్నామనే ఆలోచనే తనను ఉద్వేగానికి గురిచేస్తోందన్నారు. సినిమా అందరికీ నచ్చే విధంగానూ ఉంటుందన్నారు. దర్శకుడు రామానుజం మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన జగ్గారెడ్డి రుణాన్ని.. మంచి సినిమా ఇచ్చి తీర్చుకుంటానన్నారు. సంగారెడ్డికి వెళ్లి.. పలువురితో మాట్లాడి.. జగ్గారెడ్డి గురించి తెలుసుకున్నానని చెప్పారు. సినిమాలో జగ్గారెడ్డి పాత్రతో పాటుగా మంచి ప్రేమ కథ కూడా ఉంటుందన్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు నడుస్తున్నాయని, త్వరలోనే ఈ సినిమా ప్రారంభం కానుందని తెలిపారు. కాగా.. 'జగ్గారెడ్డి.. ఎ వార్ ఆఫ్ లవ్' సినిమా టీజర్‌ను చిత్ర యూనిట్ ఆదివారం విడుదల చేసింది.

## సమాజాన్ని శాంతి వైపు నడిపించిన దివ్య చరి తుడు మహమ్మద్ ప్రవక్త

### మండల టిడిపి నాయకులు దేశాయ్ గురు రాజ్,,,,,

**నందవరం పల్లె వెలుగు మార్చి 30** ముస్లిం సోదరుల పవిత్ర గ్రంథం ఖుర్ఆన్ అవతరించిన చంద్రమాన క్యాలెండర్ 9వ నెల రమదాన్ మాసంలో 30 రోజులు కఠినమైన ఉపవాస దీక్షను చేపట్టి,10వ నెల షవ్వాల్ మొదటి రోజున జరుపుకొనే పండుగ రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) అని, క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతన సుహృదాహేనికి ప్రతీకగా నిలిచిన రంజాన్ పండుగ సందఠరేగా మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ముస్లిం సోదర, సోదరమణులందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని,అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్ ఆకాంక్షించారు



## విశ్వావసు నామ సంవత్సర సందర్భంగా

# పంచాంగ శ్రవణం



కేసముద్రం, మార్చి 30( పల్లె వెలుగు : తెలుగు నూతన సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం కల్వల గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ పురోహితులు వేలుకూచి నాగయ్య శాస్త్రి గ్రామ పెద్దల సమక్షంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. గ్రహాల సంచారంతో అధిక శాతం ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగంలో ఎర్ర పంటలకు అనుకూలంగా ఉండి ఎర్ర, రేగడి నేలల్లో మంచి పంటలు పండుతాయన్నారు. ఈ సందర్భంగా పలువురు తమ పేర్లపై ఉన్న రాశిఫలాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, గ్రామ పెద్దలు చింతనూరి వెంకన్న, లింగాల పిచ్చయ్య, పెరుమాండ్ల ఎల్లగౌడ్, గంట రామ్మోహన్ రెడ్డి, గండి శ్రీనివాస్, గంట బాలక ృషా?రెడ్డి, తాడబోయిన శ్రీశైలం, సామల వెంకన్న, గంగ రవి, పోతరబోయిన ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ



కేసముద్రం, మార్చి 30 పల్లె వెలుగు ): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం విశ్వావసు నామ ఉగాది సంవత్సర సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పోకల శ్రీనివాస్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పోకల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మించిన నాటినుండి ప్రతి సంవత్సరం ఉగాది రోజున నూతన పట్టువస్త్రాలను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోకల రాంచరణ్ వర్మ, ఆలయ పూజారి హరిఓం మిశ్రా, అర్చక బ ృందం, ఆలయ నిర్వాహకుడు కొనకటి హరీష్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రజలకంతా శుభం కలగాలి

## ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



నారాయణఖేడ్ మార్చ్/30/ పల్లె వెలుగు నారాయణాఖేడ్ లోని రామమందిరం ఆలయంలో జరిగిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, మాజీ సర్పంచ్ అప్పారావు షేట్కార్, పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి ..

స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు

విశ్వ వాసు నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు కలగాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ అన్నారు .

తెలుగు సంవత్సరాది సందర్భంగా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉగాది సందర్భంగా నారాయణాఖేడ్ మున్సిపల్ రామమందిరం నిర్వహించిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ ఉగాది పండుగను మనం ఆనందంగా జరుపుకోవడంతో పాటు కొత్త సంవత్సరానికి సంబంధించిన భవిష్యవాణులను తెలుసుకోవడం కోసం పంచాంగ శ్రవణం చేయడం ఒక ముఖ్యమైన సంప్రదాయమన్నారు. భారతీయ సంస్కృతిలో జ్యోతిషశాస్త్రానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఉగాది రోజున కొత్త సంవత్సరాన్ని స్వాగతించడం మాత్రమే కాకుండా.. భవిష్యత్తును అంచనా వేసే విధంగా పండితులు పంచాంగాన్ని చదివి వినిపిస్తారన్నారు. విశ్వ వాసు నామ సంవత్సరంలో వర్షాలు సమ ృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని అన్ని రంగాల్లో తెలంగాణ అభివ ృద్ధి పథంలో పయనిస్తుందని పంచాంగ శ్రవణం లో పండితులు వివరించారని తెలిపారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో తెలంగాణ అభివ ృద్ధిలో ముందుకు పోతూ ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు..



## తెలంగాణ రాష్ట్ర ముస్లిం ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్

పల్లె వెలుగు / జహీరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ముస్లిం ప్రజలకు రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ స్టడీ హాల్ తరుపున రితిన్స్ అకాడమీ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ లౌకికవాదానికి , మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ఖురాన్ ఉదవించిన రంజన్ మాసంలో కఠోర ఉపవాస , దీక్షలు , క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు,జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దానధర్మాలు మానవాళికి ఆదర్శం. గంగా జమున తెహజీబ్ కు



తెలంగాణ ప్రతిక అని డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ తెలియచేశారు.

## అనంత లో కనిపించింది నెలవంక...

## సందేహాలకు లేదు ఏ వంక.....




అనంతపూర్ అర్బన్ మార్చ్ 30 పల్లె వెలుగు దినపత్రిక ఈ నెలవంక కోసం చాలామంది ముస్లిం సోదరులు మిద్దెలకి రకరకాలుగా నెలవంక కోసం వెతుకుతూ ఉంటారు. ఇక నెలవంక చూశారో, అమ్మయ్య అని ఓపిపిల్చుకుంటారు. ఆదివారం సాయంత్రం కనిపిచ్చింది నెల వంక నిసందేహంగా సోమవారం మే పండగ. ఈద్ నమాజ్ కోసం ఇప్పటికై ముస్తాబాద్ అయ్యాయి సోమవారం తెల్లవారుజామున నుంచి ముస్లిం ఇమామ్ లు ఈద్ నమాజ్ మొదలు పెట్టబోతారు.

## ఆంజనేయ స్వామి గుడిలో... ఉగాది వేడుకలు

## పూజారి రఘు మొత్తలాచార్య

అనంతపురం అర్బన్ మార్చి 30పల్లె వెలుగు (ఆధ్యాత్మిక వెలుగు) తెలుగు దినపత్రిక ఉగాది అంటేనే సరి కొత్త ప్రణాళికలు, కొత్త ఆశలు, ఉగాది పచ్చడి, కొత్త బట్టలు, రాబోయే కొత్త సంవత్సరానికి సరికొత్త స్వాగతం ఇక అసలు విషయానికొస్తే, విద్యుత్ నగర్ లోని గుడిలో ఆదివారం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి రఘు మోత్త చార్య మాట్లాడుతూ.... ఉగాది సందర్భంగా భక్తుల నామలతో ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులను తీర్చుకున్నామన్నారు. ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సహాయపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.



## కలెక్టరేట్లో ఘనంగా జరిగిన ఉగాది ఉత్సవాలు: జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



అనంతపురం అర్బన్ ఆధ్యాత్మిక వెలుగు మార్చ్ 30 పల్లె వెలుగు దినపత్రిక కలెక్టరేట్లో ఉగాది ఆదివారం ఉత్సవాలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమం లో అధికారులు,రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ కానారేన్స్లో పాల్గొన్నారు. సందర్భంగా అధికారులు బాగా పనిచేస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను బాగా మెచ్చుకున్నారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతు, అనంతపురం జిల్లా పైన సీఎం చంద్రబాబు నాయుడు చాలా ఎక్కువ ప్రేమ ఉందని వ్యాఖ్యానించారు.

## స్వర్ణ కవచంలో కనకమ్మ



బురుజుపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం లో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఆదివా రం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని స్వర? కవచంలో అలంకరించారు. పంచాంగ శ్రవణం అనంతరం భక్తులకు ఉగాది పచ్చడిని ప్రసాదంగా అందిం చారు సహాయ కార్యనిర్వాహక అధికారి తిరుమలేశ్వరరావు, వేద పండితులు, అర్చకులు, అధికారులు పాల్గొ న్నారు.

## మయన్మార్ లో మాటలకందని ప్రకృతి బీభత్సం...


మయన్మార్ లో శుక్రవారం నాడు సంభవించిన భారీ భూకంపం మాటలకందని విలయాన్ని స ృష్టించింది. ఇప్పటివరకు 1700 మంది ప్రాణాలు కోల్పోయారు. శిథిలాలు తొలగిస్తుంటే దుర్వాసన వస్తుండడంతో, అక్కడ ఇంకా మ ృతదేహాలు ఉన్నాయని స్పష్టమవుతోంది. కాగా, మయన్మార్ భూకంపానికి సంబంధించిన ఉపగ్రహ చిత్రాలు విడుదలయ్యాయి. ప్రక ృతి ఎలా బీభత్సం స ృష్టించిందన్నది ఆ శాటిలైట్ చిత్రాలు కళ్లకు కట్టినట్టు చెబుతున్నాయి. విమానాశ్రయాలు, రహదారులు, వంతెనలు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుస్తోంది. నైపిడా విమానాశ్రయ నియంత్రణ టవర్ కూలిపోయింది. విమానాశ్రయం దెబ్బతినడంతో భారతదేశం, చైనా నుండి సహాయక బ ృందాలను తీసుకువస్తున్న విమానాలు నేరుగా మాండలే, నైపిడాకు వెళ్లకుండా యాంగోన్ విమానాశ్రయంలో దిగవలసి వచ్చింది. ఇరావతి నదిపై ఉన్న ఇన్వా వంతెన కూడా కూలిపోయింది.

# చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద ఊరట

## ఉగాది కానుకగా రూ.2,000 కోట్ల బిల్లుల చెల్లింపునకు సర్కారు నిర?యం

## 17 వేల మందికి మేలు: మంత్రి కేశవ్

## జగన్ హయాంలోపెండింగ్ పెట్టారని వెల్లడి



ప్రభుత్వ పనులు చేపట్టి పూర్తి చేసిన చిన్న తరహా కాంట్రాక్టర్లకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. వైసీపీ హయాంలో కాళ్లరిగేలా తిరిగినప్పటికీ బిల్లుల చెల్లింపు జరగని చిన్న కాంట్రాక్టర్లను ఆదుకోవాలని సీఎం చంద్రబాబు నిర?యించారు. ఈ మేరకు సీఎం ఆదేశాలతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులతో ఆదివారం సమావేశమయ్యారు. దాదాపు రూ.2 వేల కోట్ల మేరకు పేరుకుపోయిన బిల్లులను చెల్లించాలని నిర?యించారు. దీంతో దాదాపు 17 వేల మంది చిన్న తరహా కాంట్రాక్టర్లకు మేలు జరగనుంది. వీరిలో 8 వేల మంది కాంట్రాక్టర్లు నీరు–చెట్టు పథకంలో పలు పనులు చేపట్టారు. మరో 9 వేల మంది ప్రభుత్వానికి సంబంధించిన చిన్నపాటి కాంట్రాక్టులు చేశారు. ఏళ్ల తరబడి తమ బిల్లుల కోసం ఎదురు చూసిన వీరికి ఉగాది సందర్భంగా ప్రభుత్వం ఊరట కల్పిస్తూ.. సాధ్యమైనంత వరకు ముందొచ్చిన బిల్లులను ముందుగా చెల్లించే విధానం పాటించి వారికి బకాయిలు ఇవ్వనుంది. ఈ మేరకు ఆర్థిక మంత్రి కేశవ్ ఆ శాఖ అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్ల బిల్లుల కోసం ప్రస్తుతం విడుదల చేస్తున్న రూ.2,000 కోట్లలో 10 శాతం పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని నిర?యించామన్నారు. రూ..కోటిలోపు ఉన్న బిల్లులకే ప్రాధాన్యం ఇస్తామని మంత్రి చెప్పారు. నీరు–చెట్టు, గుంతల రహిత రోడ్లు, నాబార్డు పనులకు ఈ విడతలో బిల్లుల చెల్లింపులు పూర్తవుతాయని వెల్లడించారు. జలవనరుల నిర్వహణ బిల్లులతో పాటు పోలవరం ప్రాజెక్టుకూ కొన్ని నిధులు విడుదల చేస్తామని కేశవ్ వెల్లడించారు. ఎన్ని ఇబ్బందులెదురైనా పెండింగ్ బిల్లులు చెల్లిస్తూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని మంత్రి చెప్పారు. ఈ బిల్లులన్నీ జగన్ పాలనకు చెందినవేనని, మూడు, నాలుగేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

# జీవితాంతం సమాజం కోసమే

## చివరి వరకు ప్రజల కోసమే పనిచేస్తా ..

## ఉగాది వేడుకల్లో ఏపీ సీఎం చంద్రబాబు

'నా జీవితాంతం సమాజం కోసం పనిచేయాలన్న ఏకైక లక్ష్యంతో ఉన్నాను. చివరి వరకు ప్రజల కోసమే పనిచేస్తాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలోనూ, క ృషా?జిల్లా ఆత్కూరులోని స్వర?భారత్ ట్రస్ట్ ఆదివారం నిర్వహించిన ఉగాది సంబరాల్లోనూ ఆయన పాల్గొని, మాట్లాడారు. 'పండుగలు మన దేశ సంస్కృతిలో ఒక భాగం. అవి మన వారసత్వం. పండుగ అంటే స్వీట్లే కాకుండా.. అన్ని రకాల సమస్యలూ ఉంటాయి. వీటిని ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను సమాజం, కుటుంబ వ్యవస్థలు మనకు ఇచ్చాయి. వికసిత్ భారత్ ద్వారా 2047 నాటికి ప్రపంచంలోకెల్లా నంబర్ 1, 2 స్థానాల్లో భారతదేశం ఉంటుంది. ఇప్పుడు నేను వేసే పునాది ప్రపంచంలోనే తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలబెడుతుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com